శ్రీ

శ్రీరస్తు.

శ్రీమహా దక్షిణామూర్తయేనమః.

శ్రీమత్పార్థివేశ్వర పూజాధురంధరుండగు
శ్రీధరమల్లె వేంకటరామకవిసార్వభౌమునిచే
భక్తిమోక్షప్రదాయకంబుగనుసుజనమనోరంజనంబుగను
గద్యపద్యాత్మకంబుగా రచియింపఁబడిన

బ్రహ్మోత్తర ఖండము.

అనుపురాణరత్నము.

ఇది,

పండితులచే బరిష్కరింపఁబడి,

నక్కల.

విజయరాఘవులునాయుడువార్లవలన
తి. బాలకిష్ణనాయగర్ వారి
శ్రీ చిదానంద ముద్రాక్షర శాలయందు
ముద్రింపించి ప్రచురింపఁబడియె.

నెం. 7, కూంకేశర్ వీధి పాతచాకలపేట మద్రాస్.

1914

శ్రీ శివలింగాష్టకము.

బ్రహ్మమురారిసురార్చితలింగం నిర్మలభాసురసేవితలింగం
జన్మవిదుఃఖవినాశనలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

జనకమహామణిభూషితలింగం దినకరకోటిసమప్రభలింగం
సనకసనందనవందితలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

సిద్ధసురాసురపూజితలింగం బుద్ధిపరాపరమాత్మసులింగం
సిద్ధసుపుష్పసువేష్టితలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

సురగురుసేవ్యసుపూజితలింగం సరసిజనయనసురార్చితలింగం
మరణవ్యాధినివారణలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

యక్షసుకిన్నరపూజితలింగం కుక్షిజగత్త్రయకారణలింగం
దక్షసుయజ్ఞవినాశనలింగం తత్ప్రణమామి సదాశివలిం॥

కుంకుమచందనలేపితలింగం పంకజపుష్పసువేష్టితలింగం
సంచితపాపవినాశనలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

దేవగణార్చితదివ్యసులింగం భావజజనకసదార్చితలింగం
రావణగర్వవినాశనలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

అష్టతనూపరివేష్టితలింగం సృష్టిలయస్థితికారణలింగం
కష్టదరిద్రవినాశనలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

ఇతి శ్రీమచ్ఛంకరాచార్యవిరచితం
శివలింగాష్టకం సంపూర్ణం.

శ్రీ ర స్తు.

శ్రీహయగ్రీవాయనమః.

బ్రహ్మోత్తర ఖండము - ప్రథమాశ్వాసము.

శ్రీగౌరీపతిఁగూడి హైమవిలసత్సింహాసనాసీనుఁడై
వాగర్థాంచిత రీతినుండి నిజలావణ్య ప్రసంగంబులన్
రాగంబొప్ప వినోదముల్ సలిపి యార్యారత్నహారప్రభన్
దాగన్పట్టినమాత్రనూతడిలు భద్రాత్మున్ శివుంగొల్చెదన్

ఉ॥ ఆదియుగంబునందు మహిషాసుర శుంభనిశుంభరక్తబీ
జాదిసమస్తదుర్మద నిశాటవిదారణ మాచరించి బ్ర
హ్మాదులుగొల్వఁ దాండవములాడిన శ్రీజగదంబమాకున
త్యాదరలీలనిచ్చు విజయంబుల శాశ్వత వైభవంబులన్

ఉ॥ ఎప్పుడు ధర్మహానియగు నీధరణీస్థలి నాత్మణంబునన్
దప్పక మాటిమాటి కవతారము లెత్తుచు సాధుకోటి మే
లొప్పఁగ నుద్ధరించి కుజనోద్ధతిమాన్పిన విష్ణుమూర్తి మా
యన్పకృపాపయోనిధి నిరంతర సౌఖ్యము మాకునీవుతన్

సీ. ఏసుందరాంగి ప్రాలేటిరాచూలన నమృతంబుతోఁగూడనవతరించె
నేభామినీకటాక్షముచేత నజరుద్రమఘవులకిచ్చె సామ్రాజ్యపదవి
యేచకోరేక్షణ కేపారిద్దు శ్రీవిష్ణు వక్షస్థలంబు నివాసమయ్యె
నేదేవిభజనంబు హితమతిఁగావింపఁజలియించి లేములుదొలఁగిపోవు
శారదయుశంభురాణియుశక్రసతియు, నేజగన్మాతసఖ్యంబునిచ్ఛయింతు
రట్టివిష్ణువధూటిభాగ్యములపేటి, శ్రీమహాలక్ష్మిమమ్ము రక్షించుఁగాత॥

చ. ప్రజలసృజించివారల పురాకృతకర్మ ఫలానుభూతులన్
నిజముగాఫాలదేశముల నెమ్మిలిఖించెఁగ నేర్పుగల్గువా
రిజభవుఁడష్టనేత్రుఁడు విరించి సురాసురమానిసన్నుతుం
డజుఁడు విభుండు మాకొసఁగు నాయువు శ్రేయము సర్వసిద్ధియున్॥

ఉ॥ చుక్కల రాయఁడౌదలను శోభిల గేలను వీణెమీటుచున్
మక్కువఁబుస్తకంబు జపమాలికయున్ ధరియించుతల్లిన్

జక్కనీయంచ తేజిగల సాధ్వికి నాశ్రిత కల్పవల్లికిన్
మ్రొక్కెద శారదాంబకు నమోఘకవిత్వ పటుత్వసిద్ధికిన్

మ॥ కటనిష్యంద మదభ్రమద్భ్రమర సంఘక్షేపణావ్యాజ వి
స్ఫుట కించిచ్చలిత స్వకర్ణపవనప్రోక్షిప్తశైలోత్కరున్
బటుదంతాంచల ఖేలనోద్ధృతధరాభారైకసంప్రీశిత
స్ఫటిరాడాదిసరాహకీర్తితబలున్ బ్రార్థింతు హేరంబునిన్

క॥ సామజవదను గణేశ్వరుం, జామరకర్ణుని మహాత్ము శంకరతనయున్
వామనరూపుని దలంచెద, నేమముగ మదీయ కావ్య నిర్విఘ్నతకున్

మ॥ శ్రుతిచోరుండగు సోమకుండనెడు రక్షోవీరునిం ద్రుంచి రో
హిత రూపంబున నార్థిఁ జొచ్చి యతనిన్ హింసించి యామ్నాయముల్
చతురత్వంబున బ్రహ్మకున్ మరలఁగా సంప్రీతితో నిచ్చి తాం
గృతకృత్యుండగు దేవదేవుని హయగ్రీవున్ బ్రశంసించెదన్

,, ఉదయాస్తాచలసీమలన్నిలిచి యయ్యుష్ణాంశువిం జేరినె
య్యదినాచార్యుని గావరించి సకలామ్నాయాది విద్యాఢ్యుఁడై
కదనక్షోణిని దైత్య వీరవరులన్ ఖండించి శ్రీరామకా
ర్యదయాళుండగు నాంజనేయుని దగన్ బ్రార్థింతు నశ్రాంతమున్

పూర్వకవిస్తుతి.

గీ॥ వరుసవల్మీకసంభవ వ్యాసకాళి, దాసభవభూతిబిల్హణ దండిమాఘ
భట్టబాణమయూరాదిభద్రయశులఁ, గావ్యదక్షులగీర్వాణకవులఁదలఁతు.

ఉ॥ నన్నయభట్టు దిక్కనను నాచన సోముని భీమనాఖ్యునిం
బన్నగశాయి భక్తుఁడగు బమ్మెర పోతన నల్లసాని పె
ద్దన్నను పాండురంగకవి ధన్యునిఁ బింగళి సూరనార్యునిన్
సన్నుతిఁ జేతు నాంధ్రకవి సత్తములన్ సుకవిత్వసిద్ధికిన్

క॥ మక్షికములు వ్రణముల, నీక్షించెడిభంగి తప్పు లెన్నుచునుండే
కుక్షింభరులగు కుకవుల, నక్షములయినట్టివారి నాక్షేపింతున్

వ॥ అని మదీయ కులదేవతాప్రార్థనంబును నాంధ్ర గీర్వాణ కవిరాజకీర్తనంబును గుకవి ధిక్కరణంబునుం గావించి యేనొక్క పురాతన పుణ్యచరిత్రంబు పద్యకావ్యంబుగా దెనుఁగున రచియింప వలయునని మనంబున విచారించుచున్న సమయంబున.

కవీశ్వరునకు శ్రీరామమూర్తి సాక్షాత్కరించుట.

సీ॥ బలభిన్మణిశ్యామ భాసురాంగముతోడఁ గమలవిశాల నేత్రముల
తోడ నాజానుదీర్ఘ బాహాదండములతోడ శశిబింబసుందరాస్యం
బుతోడఁ గరయుగ్మకీలిత శరచాపములతోడ నవరత్నమయ భూ
షణములతోడ హాటకమయదీప్తహారి తాంశుకముతోడ రతిరాజ
కోటివిభ్రమముతోడఁ గామినీయుక్తవామభాగంబుతోడం.
గలితకరుణాకటాక్ష వీక్షణములమర
నామకస్వప్నమునఁదోఁచె మానినీయుఁ,
డొకమహాపురుషుండు శౌర్యోజ్జ్వలుండు.

వ॥ ఇట్లు మదీయ భాగ్యదేవతయునుం బోలెఁ బ్రసన్నుండయి వెలుంగుచున్న యద్దివ్య పురుషు నింగాంచి భయభక్తి వినయసంభ్రమంబులు దోపఁబులకీకృతశరీరుండనయి యేను బ్రణామ కృత్యంబు లాచరించి నిటలతటఘటితాంజలిపుటుండనయియున్న నన్నుఁ గరుణార్ద్రదృష్టిం జూచి యమ్మహాత్ముండు సర్వజ్ఞుండుగావున మన్మనోభిప్రాయం బెఱింగి యేను గరుణామృత సముద్రుండనగు రామభద్రుండ భవద్వాంఛితంబు సఫలంబు సేయుటకు నీకుం బొడసూపితినని పలికి మఱియు నిట్లని యానతిచ్చె,

గీ॥ నీవుకృతినొనరింపఁ బూనితివి గాన.
దానికేనుసహాయతఁ దగనొసఁతుఁ
గమ్యతరముగ నాంధ్రగీర్వాణభాష,
ణములరచియింపుమఖిలమానవులువొగడ.

క॥ శంకరుండేన్ను నేనే, శంకరుండును గాననీదు సమ్మతమ్ముగ నిశ్శంక
మతినొకరి పేరిట, నంకితమ్ముగం గృతినొనర్పు మలరుశుభంబుల్.

వ॥ అని యానతిచ్చి యమ్మహాత్ముండు తిరోధానంబు నొందిన నేను బ్రభాతసమయంబున మేల్కాంచి యాశుభస్వప్నంబు మదియ చేలాంచల స్థితం బయిన మహాధనంబుగా నిశ్చయించి మత్కావ్యంబునకు నెయ్యది సమకూరునో యని వితర్కించుచున్న సమయంబున॥

వంశానుక్రమణిక.

సీ॥ శ్రీదేవితోఁగూడి చెలఁగుచుండెడువాఁడు చుట్టుకైదువు జేతఁబట్టువాఁ
డు బంగరువన్నె దువ్వటముగప్పెడువాఁడు పక్కిరాతేజి పైనెక్కువాఁడు
కాండజాతభవాన్డకాండమే లెడువాడు నాద్యంతరహితుడై అలరువాఁడు

నీలంపుఁజాయలనెమ్మేనుగల్గువాఁ డిష్టకామ్యార్థంబులిచ్చువాఁడు
నారదవ్యాససనకసనందనాది, మౌనిహృత్పద్మకర్ణికాసీనుఁడగుచు
నఖిలజగముల క్షేమంబులరయుచుండునార్తరక్షణుఁడాదినారాయణుఁడు
గీ. అత్రిశ్రీవిష్ణునాభియందవతరించె, తామరసగర్భుఁడతనిసంతతిఁజనించె
వేదవేదాంతశాస్త్రార్థవేదియయినమునివరేణ్యుఁడువిష్ణువర్ధనుఁడనంగ.
క. వెలయఁగనమ్మునిసంతతి, నలఘుప్రాభవుఁడు వైష్ణవాచారపరుండై
తలిశానప్పజనించెను, కలియుగమునఁజతురుపాయకార్యజ్ఞుండై.
,, ఈతలిశానప్పవశీ, భూతానిలనందనుండు బుధనుతుఁడుమహా
భూతోచ్చాటనదక్షుఁడు, జ్యోతిఃకులాంభోధిపూర్ణసోముఁడు వెలయన్.
,, ఘనుఁడామంత్రిశిఖామణియనుపమయశుఁడొప్పెనాశ్వలాయనసూత్రుం
డసనాచార్యదురంధరుఁ, డనబడగల్నాటికన్నడాన్వయుఁడనఁగన్.
,, ఈతలిశానప్పకువిమ, లాతతసత్కీర్తిశాలిహరిచరణాంభో
జాతధ్యానపరుండగుసీతారామప్రభుండు చెలువుఁడుపుట్టెన్.
శా. చేతోజాతజయంతసుందరుఁడు కాశీసేతుపర్యంతవి
ఖ్యాతప్రాభవశక్తియుక్తుఁడులసద్గాంభీర్యవారాశిని
ర్ధూతాఘుండునువిష్ణువర్ధనసగోత్రుండాశ్రితత్రాణుఁడై
సీతారామఘనుండుపొల్చుజగతిన్ శ్రీమంతుఁడోనాజనుల్.
గీ. అతఁడునిజపత్నియైనలక్ష్మాంబయందు, సారిదిగోవిందరామునిసుబ్బనార్య
గాంచెరఘుపతిజానకీకాంతయందు, మున్నుకుశలవధీరులఁగన్నపగిది.

వ. అందగ్రజుండు.

మ. సరసంఘుంబునుతింపఁగాఁబ్రబలెశ్రీనారాయణబ్రహ్మస
ద్గురుకారుణ్యకటాక్షలబ్ధవిలసద్యోగానుసంధానని
ర్భరజాగ్రత్సహజామనస్కపరమబ్రహ్మైక్యబోధామృతాం
కురితాదృశ్యచరాచరాత్మకుఁడునై గోవిందరాముండిలన్.
ఉ. మంత్రియుగంధరుండు శతమన్యుమహావిభవుండు లోభిదు
ర్మంత్రిగజాంకుశుండు రిపుమర్దనవిక్రమశాలి దేవతా
మంత్రిసమాననీతిగుణమాన్యుఁడు ధన్యుఁడు తారకస్వర
స్మంత్రపరాయణుండు బుధమాన్యుఁడుసుబ్బనమంత్రి ధారుణిన్.
క. హరిభక్తియుగురుభక్తియుఁ, బరజనహితమార్జవంబుబంధుప్రియముం
గరుణాపరతయుఁగలిగిన, సరసుఁడుసుబ్బనసాటిసభ్యులుగలరే.

శా. ఆసుబ్బన్న యనుంగుమామ నరసింహస్వామి పాదాబ్జసే
వాసంభావిత భాగ్యవైభవుఁడు తత్త్వజ్ఞానవైరాగ్య దూ
ర్వాసవ్యాసవసిష్ఠసన్నిభుఁడు భాస్వన్మంత్రతంత్రాగమా
భ్యాసప్రజ్ఞుడు పోల్చ వేంకట నృసింహామాత్య చంద్రుండిఁకన్.

సీ. శ్రీమహనీయలక్ష్మీ నృసింహపదాబ్జ మధుపాయమాన సన్మానసుండు
రమ్యగుణుండు భారద్వాజగోత్రుండు సలలితరాజాంశ సంభవుఁడు
ధర్మార్థకామామృతప్రాప్తచరితుండు విమలతేజుండు భూవిదితయశుఁడు
ప్రాహూర్ణకప్రజాపటలచింతామణిబంధుమండలకల్పపాదపంబు
నరసరామాయణాన్వయజలధిచంద్రుఁ, డైనవేంకటరామునకాత్మజుండు
సొరిదిరాఘవనరసింహసోదరుండు, ధరణిఁబొగడొందె వేంకటనరసఘనుఁడు.

తే. అతఁడు నిజసాధ్వియైన లక్ష్మాంబ యందు,
గాంచె నరసమ్మ యనఁగ వెంకమ్మయనఁగఁ
బరగు నిద్దరు దుహితల భద్రమతుల,
మఱియు జిక్కప్పయను సత్కుమారమణిని.

శా. ఆచిక్కప్ప మహాప్రధానమణి వేదాంతార్థ విజ్ఞాత మే
ధా చక్రీశుఁడు రాజయోగసుకళా ధౌరేయుఁ డాత్మైక్యని
ష్ఠాచాతుర్యపరుండు సద్గురు కటాక్షావాప్తి ధీయుండునై
భూచక్రంబునఁ బేరుగాంచి వెలసెన్ బూర్ణప్రయోగాఢ్యుఁడై. అంత.

క. ఘనుఁడా సుబ్బన్న జగ, ద్వినుతుఁడు రామాయణంబు వేంకటనరసిం
హునిపుత్రియైన నరస, మ్మను బరిణయమయ్యె హరిరమాసతిపగిదిన్.

సీ. అతిథిసత్కారంబు లాచరించెడివేళ సన్నపూర్ణకుసుద్ధియనఁగవచ్చు
నతిశయభోగంబు లనుభవించెడిపట్ల శ్రీదేవికినిసాటిచెప్పవచ్చు
సతతక్షమాగుణసంపత్సమృద్ధిచే భూదేవికినిసరిఁబోల్పవచ్చు
బరమపాతివ్రత్య భవ్యశీలంబులనయ్యరుంధతికి జోడనఁగవచ్చు.

తే. నారి సుబ్బన్న మంత్రియర్ధాంగ లక్ష్మి,
యనఁగ చెలువందు నిరతంబు నవనియందు
విమల సౌజన్య సీమ సాధ్వీ లలామ,
నవ్యసౌభాగ్యనికురుంబ నరసమాంబ.

మ. సూనశరోప మానుఁడగు సుబ్బనమంత్రి ముదంబు మీఱఁగా
నానరసమ్మయందు నుదితార్కసమానుల గాంచె మువ్వురన్

భూనుతకీర్తి పాండునృప పుంగవు డాపృథ యందు ధర్మజున్
మానితశౌర్యు భీము నసమానుని పార్థునిఁ గల్గనైవడిన్

గీ॥ ఆకుమారాహ్వయంబుల నభినుతింతు,
ధర్మశీలుండు రామ ప్రధానమౌళి
రాజమాన్యుండు లక్ష్మీనారాయణుండు,
రమ్యతకీర్తి చెంగల్వరాయ విభుఁడు.

క॥ ఈమువ్వురుసుతులందును, హేమంతశేషాహిమూర్తి యనఁగా వెలసెన్
రామన్న కల్పతరుచిం, తామణిసురధేనుసదృశదానోజ్జ్వలుఁడై.

సీ॥ పక్షపాతంబునఁ బక్షపాతము లేని నిర్మలస్వాంతుండు నిపరుఁడు
రణభీరుతయు వితరణభీరుతయు లేని సత్యప్రతిజ్ఞుండు సజ్జనుండు
హరునందు దైత్యసంహరునందు మతభేద వాదంబు లేని తత్త్వజ్ఞమూర్తి
అధికారులందు ననధికారులందును సమదృష్టి గలుగు నిశ్చలగుణుండు.

తే॥ యువనకర్ణాటహూణదేశాధినాథ, ఘనతరాస్థానమంటపాగ్రములనిలిచి
రాజకన్యదుకీర్ణతాపౌషధి వెలయు, ధైర్యగుణశాలి రామప్రధానమౌళి.

క॥ ఆరామామాత్యునకును, గూరిమితమ్ముఁడన వెల సెఁ గూరిమిలక్ష్మీ
నారాయణప్రధారుని, బేరయ్యోమహేంద్రునకును పేంద్రునిమాడ్కిన్

సీ॥ తనకీర్తితరకుంద ఘనసారచంద్రికాశరదభ్రవిభ్రమస్ఫురణ మెరయఁ
దనవిక్రమోద్వృత్తితారకప్రత్యర్థిపరశురామాతిగప్రతిభ వెలయఁ
దనవదాన్యతకర్ణ ధారాధరామరక్షోణీరుహంబుల్ జుల్క సేయ
తనదు వైష్ణవభక్తి తార్క్ష్యవిష్వక్సేన పార్థాదిసామ్యవిభ్రమత నెసయ
ధాత్రినిస్థలి జెలువొందు ధర్మపరుఁడు, బంధుపోషణుఁ డతిమృదుభాషణుండు
శౌర్యగాంభీర్యధైర్యాదిసకలసుగుణ, రత్నములకుప్పలక్ష్మీనారాయణప్ప—

చ॥ అతనియనుంగుతమ్ముఁడు మహామతిమంతుఁడు దానమాన వి
శ్రుతుఁడు ముకుందభక్తి పరిశుద్ధమనస్కుఁడు సాధులోకస
మ్మతుఁడును నీతిశాలి యసమానగుణాఢ్యుఁడు రూపకాంతిస
ద్రతిపతి యొప్పు చెంగలువరాయుఁడు ధైర్యకళాభిరాముఁడై అందగ్రజుండు

క॥ రామఘనుఁ డధికసుగుణా, రాముఁడు కొపూర్వ్యఖ్యాదిరాజతనూజన్
శ్రీమతియగు సచ్చమ్మను, గోమతి నివరించె నుభయకులములు వెలయన్

ఉ॥ సమ్మతశీలవృత్తముల శాంతదసానుభవంబునన్ వివే
కిమ్మున దానమానములఁ గారునికొత్యములక్ బతివ్రతా

త్వమ్మునఁజోతిరాను సచివాగ్రణికిం బ్రియపత్నియైనయ
చ్చమ్మకుసాటివత్తురె నిజమ్ముగలోకములోనభామినుల్.

క॥ ఆలక్ష్మినారాయణుఁ. డోలిమియతిరాజు రాఘవోత్తమసుతయా.
శీలవతిసుబ్బమాంబను, బాలామణినుద్వహించెభాగ్యములొలయన్॥

సీ॥ కొనఁబ్రేలఁజూపించు కొననియరుంధతి చలనంబునొందని కలిమిబోటి
చెండికగానట్టి శైలరాజతనూజ తలవాకిలెఱుఁగని పలుకువెలఁదిపతివ
చోహితవృత్తిఁబఱగులోపాముద్రభయకంపములులేనిపంటపొలఁతి
చెలువునిఁకళంకుఁ జేసినరోహిణి వరుషోక్తులాడవిధరణితనయ

తే॥ యనఁగవిలసిల్లిలక్ష్మీనారాయణప్ప, పాలిసౌభాగ్యలక్ష్మియై ప్రబలుచుం
డుస్థిరకృపాలంబుపోషితద్విజకుటుంబ, సోమసంకాశముఖబింబసుబ్బమాంబ

తే॥ కంతుసన్నిభుఁడైనచెంగల్వరాయ, ఘనుఁడు రామాయణంబుచిక్కప్ప
పుత్రిచెంచమ్మాంబనువరియించెనంచితముగ, ఫలునుడుసుభద్ర జేపట్టినట్లు॥

వ॥ అంత.

క॥ ఆరామఘనుఁడులక్ష్మీ, నారాయణధీరుఁడుసుజనస్తుత్యగుణో
ద్ధారతఁ బేరొందిరిక్కా, శీరామేశ్వరసుమధ్యసీమలయందున్॥

వ॥ మఱియు నమ్మహాప్రధానశేఖరులు శ్రీరామచంద్రచరణారవిందమకరందబిందుబృందాస్వాదనతుందిలేందిందిరాయమాన సానందమానసులును నిరంతరాన్నదానసంతర్పితానేకభూసురాశీర్వాదసంపన్నులును మహావిభవాభిరాములును సమస్తజనమాన్యులును సకలసద్గుణసంపన్నులును బరేంగితజ్ఞాననిపుణులును నీతిశాస్త్రవిదులును బరోపకారులును బరస్పరసాభాత్రితృణులునునై యనవరతంబు నఖిలబాంధవమిత్రపుత్రవిద్వజ్జనకవిగాయకపౌరాణికసహితంబుగా నిష్టకథానులాపంబులఁ బ్రొద్దుగడుపుచుండి యొక్కదివసంబున నపుత్రసంతానలాభమహాభిలాషంబు మనంబున నంకురింప సప్తసంతానంబులయందు ముఖ్యసంతానంబు ప్రబంధంబుగావున నస్మద్గురుదేవతావతంసుండగు పార్థివేశ్వరుని పేరిట నంకితంబుగాఁ గృతిరచియింపనొక్కకవీంద్రుని యోగింపవలయు నట్లైన నస్మద్వంశంబు పావనంబగు నాచంద్రతారార్కంబుగా యశంబు ధృవంబయి యుండునని మనంబున నిశ్చయించి.

శా॥ శ్రీమద్వేంకటరామనామునింగవిశ్రేష్ఠున్ రమాసల్లభ
పేరిమాపాంగవిశేషలబ్ధవితాభివ్యక్తసూక్తిస్వతుం

గామారీస్తవభక్తియుక్తవిలసద్గాంభీర్యధైర్యాఢ్యునిన్
నామోదంబునఁ జూచి లక్కారి సముద్యత్కౌతుకంబొప్పఁగన్॥

క॥ వనములనుదటాకంబులు, ధననిక్షేపములు దేవతాగృహములునం
దనములు పురములుక్రతులును, జనములకీవిదలఁ సప్తసంతానంబుల్॥

క॥ ఈచెప్పిన సరితానము, లాచంద్రార్కముగనుండునయి సనుగృతియే
భూచక్రంబునఁ బుణ్యా, కథాచరితంబగుచు శాశ్వతంబుగ వెలయున్॥

వ॥ అట్లుగావున.

సీ॥ శ్రీవేంకటాచల శ్రీమదహోబలమధ్యసీమలయందుఁ బ్రసిద్ధమగుచు
సిరులచేఁ జెన్నొందె శ్రీశైలదక్షిణ ద్వారమైతగు సిద్ధవటపురంబు
అప్పురంబునకుఁ బ్రత్యగ్భాగమునసర్థ యోజనదూరమై తేజరిల్లు
జలసస్యతరులతాజనకృతానందమై పురుహూతపురిఁబోలు బెన్నవోలు॥

ఆ॥ అదిపురాతనంబు నస్మదీయగ్రామ, మచటజనపదంబులై దుగలవు
అట్టిపల్లెలందు నంబాపురంబునా, వెలయునొకటి భూమితిలకమగుచు॥

ఉ॥ శ్రీతిమితుర్విదార్యజన, సేవ్యపరుండు పినాకినీతట
స్థాపితమందిరుండును భుజంగవిభూషణుఁ డీశ్వరుండు నం
బాపురవాసుఁడైన వృషభధ్వజుపేరిట నంకితంబుగా
దీపితమైనయొక్కకృతి దెల్లముగా రచియింపఁగాదగున్॥

క॥ ఖండేందుధరప్రియమగు, ఖండలభాగ్యప్రదంబు కల్మషలతికా
ఖండననుగు బ్రహ్మోత్తరఖండము రచియింపు పద్యకావ్యముగాఁగన్॥

గీ॥ తరుతటాకాదిసప్తసంతానములకు, నొక్కవేళలశైథిల్యము ప్పతిల్లు
గానికృతులకు నెన్నంగహాని లేదు, ప్రతియుగంబున ధ్రువమ్ములై వెలుగుచుండు॥

ఉ॥ శ్రీవనితాధిపాంఘ్రి సరసీరుహయుగ్మము సేవజేసినన్
కేవల భక్తియుక్తి శివకేశవభేదము జేయుమెన్నఁడున్
గావున నీశ్వరాంకితముగా రచియింపు మహాంధ్రకావ్యమున్
పావనమైనపుణ్యకథ బల్కిన సర్వశుభంబులయ్యెడిన్॥

వ॥ అనిపలికి బహుమానపూర్వకంబుగా దాంబూలజాంబూనదాంబరాభరణంబు లొసంగిన నేనును బరమానందకందళిత హృదయారవిందుండనై స్కాంధపురాణోక్తంబైన బ్రహ్మోత్తరఖండంబు పరమేశ్వర మహిమానుభావంబును బురాతన పుణ్యచరితంబును భోగమోక్షప్రదంబును నగుటం జేసి.

ఉ॥ ఉత్తములైనపూర్వకవు లొక్కట నాంధ్రకృతుల్ రచింపుచు
న్నిత్తఱిమన్మహానుకృత మెట్టిదొ యాముఁ దెనిగింపరైరి బ్రహ్మో
త్తర ఖండమిప్పుడది యొప్పఁగఁ జెప్పెద బద్యకావ్యముఁ
జిత్తమునందు నమ్మదము చెందఁగఁ జన్మము సార్థకంబుగన్॥

కం॥ పురహరుసుతించు కావ్యము, లిరవుగ శబ్దార్థపుష్టిహీనములైనన్
సరసంబు లిక్షుఖండము, లురువక్రములైన రసము లూరకయున్నే॥

వ॥ అట్లుగావున నిమ్మహాపురాణంబు సకలజన మనోహరంబుగా దెనుఁగు గావించెదనని మనంబున నిశ్చయించి కృతినాథుండైన శ్రీమహాదేవునకు షష్ఠ్యంతంబులు వివరించెద.

షష్ఠ్యంతములు.

క॥ ఓంకారరూపునకుఁ బా, శాంకుశశూలాయుధునకు నకళంకునకున్
శంకరునకు బన్నగరా, ట్కంకణునకు శాశ్వతునకును గౌరీశునకున్

క॥ సారంగదనుజనాయక, సారంగమృగేంద్రునకును సజ్జనపటలీ
సారంగవారిధరునకు, సారంగధరాగ్రునకును సర్వజ్ఞునకున్

,, హాలాహలభక్షణునకు, కైలాసనివాసునకును గాలాత్మనకుం
గాలమదధ్వంసునకును, ఫాలాక్షునకభవునకును బరమాత్మునకున్

,, ఉక్షేంద్రవాహునకు సం, రక్షితబాణునకు రాజరాజాప్తునకున్
కుక్షిస్థితభువనునకును దక్షాధ్వరహరునకమితతాపఘ్నునకున్

,, అంబరకచునకు గంచ, ర్మాంబరధారునకు సచ్చిదానందునకున్
శంబరధరశేఖరునకు, నంబాపురవాసునకు మహాదేవునకున్

వ॥ అంకితంబుగా నారచియింపంబూనిన బ్రహ్మోత్తరఖండంబను మహాపురాణంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన,

సీ॥ కపిలమార్కండేయ కణ్వకౌశికముఖ్యబహుతాపసాశ్రమభ్రాజితంబు
మునింస్యజాహస్తవనజాతధృతఘటీవారివర్ధితవృక్షవాటికంబు
వైఖానసోత్సంగవర్జితనాభినాళస్ఫురన్మగజాబలక్షితంబు
సంయమ్యనుష్ఠానసమయోచితస్వచ్ఛపులినశోభితనతిభూషితంబు
హంససారసచక్రవాకాదిపక్షి, కలకలారావకాసారకలితమగుచు
వెలయుజగతీతలంబున విబుధవరశరణ్యమొప్పారు నైమిశారణ్యమెపుడు॥

గీ॥ బ్రహ్మపారరతులు బ్రహ్మసమానులు, యోగదీక్షితులును యోగరతులు
బ్రహ్మనిష్ఠులైన బ్రహ్మర్షివరులచే, నొప్పుచుండు నవ్వనోత్తమంబు॥

వ॥ మఱియు నమ్మహారణ్యంబు గాలవశాండిల్య పిప్పలకింశుకప్లక్ష వటతింత్రిణీరసాలసాల తమాల చందనాద్యనేక వృక్షవాటికా విరాజితంబును సింహ శరభ శార్దూలగండక భేరుండ వరాహ సారంగ గజ గవయ రోహిష మహిషాది మృగసంకులంబును భరద్వాజ శుక శారికా నీల కంఠ క్రౌంచరవముఖరిత దిఙ్ముఖంబును వికసితకమలకైరవామోదగుమగుమిత జల ప్రపూరిత కమలాకరంబులుం గలిగి భువనపావనంబు నైయొప్పు నవ్వనంబునందు శౌనకాదిమహామునులు వ్యాసశిష్యుండును రోమహర్షణ కుమారుండును నైన యుగ్రశ్రవసుండను పేరం బరంగిన సూతునివలన సకల పురాణేతిహాసకథలు వినుచుండి యొక్కనాడు వెండియు సూతుంజూచి యమ్మహామును లిట్లనిరి.

క॥ ధన్యుండవు విద్వజ్జన, మాన్యుండవు కుశలమతివి మాన్సితగుణ సౌజ
న్యుండవు మానవసా, మాన్యుండవె నీవు నిసమానులుగలరే॥

శా॥ వేదవ్యాసమునీంద్రుం డాద్యుండు మహా విద్వద్వతంసుండు దా
వేదార్థంబు పురాణసంహితలుగా విఖ్యాతి నిర్మించి వి
ద్యాదానంబుగ నీకొసంగ నవి యాద్యంతంబుగా నట్టిస
మ్మోదస్ఫూర్తి జెలంగ బల్కితివి సంపూర్ణాంతరంగుండవై॥

,, ఉల్లంబందుల నన్యకర్మ కలనం బూహింపగా నేటికిం
ముల్లోకంబుల కాదిదేవుడు జగత్పూజ్యుండు గౌరీశుడు
ద్యల్లక్ష్మీశ ఫలదుండు శంభుడు శివుండల్లాటనే తత్కథా
సల్లాపంబుల బొందుం బుణ్యము భవజ్జన్మంబు ధన్యంబుగన్॥

ఉ॥ వింటిమి సర్వధర్మములు వింటి మశేషపురాణసంహితల్
వింటిమి పూర్వరాజుల పవిత్ర చరిత్రము లార్యవృత్తముల్
వింటిమి విష్ణుసత్కథలు వీనులవిందుగ నింక మాకు ముక్కంటి
చరిత్రముల్ వినగ కౌతుకమయ్యెడి, దెల్పు మేర్పడన్॥

సీ॥ కాలునిర్జించి మార్కండేయమునికి గల్పాంతపర్యంత దీర్ఘాయు వొసగె
దశకంఠరునకు దేవదానవాభేద్యుండై భాసిల్ల నొకచంద్రహాస మొసంగె
భక్తవత్సలుండవుట బాణాసురున్నిల్లు వాకిలి కావలియుండె సత్కరుణ మెఱసి
గాండీవిరథము చెంగటనుండి శూలియై కౌరవ్యబలముల నిరుజేసె
పార్వతీప్రియుండు పరమపవిత్రుండు, చంద్రశేఖరుండు శంకరుండు
అమ్మహానుభావు నాశ్రయించినవార, లిందునందు శుభములందుచుండు॥

క. ముంగొంగు పసిఁడి వాకిలి, ముంగిట కల్పద్రుమంబు మొగిగోష్ఠములో
నం గల్గు కామధేనువు, తం గేడు జున్నరయఁగా సదాశివుఁ డెందున్.

వ. అట్లు కావునఁ బరమేశ్వర చరిత్రంబులును దక్షవచవ్రత ప్రభావంబులును దద్భక్తలక్షణంబులును సవిస్తరంబుగాఁ దెలియంబలుకవలయునని శౌనకాది మహామునులు శివకథాశ్రవణ కుతూహల చిత్తులై యడిగిన రోమహర్షణకుమారుండగు సూతుండు పరమానంద కందళితాంతరంగుండై యమ్మహర్షులకిట్లనియె మహాత్ములారా సర్వజ్ఞులైన మీకుం దెలియరాని యర్థంబులుం గలవే నైనను మీరు నన్నడిగిన ప్రశ్నలకు నుత్తరంబీవలయుంగావున నాకుం దోఁచినంతయుఁ జెప్పెద సావధానులరై వినుండని కృష్ణద్వైపాయనుం దలంచి గురువందనంబు గావించి పంచాక్షరీ మహత్వం బిట్లని చెప్పం దొడంగె.

పంచాక్షరీ ప్రభావము.

క. పంచాక్షరీ మహాత్మ్యము, లెంచఁగ శక్యంబె జగతి నెవ్వారికైనన్
బంచాస్త్రజనక శక్రవి, రించి ప్రముఖులు దలంతు రిష్టముగాఁగన్.

గీ. పుణ్యకాలమందు పుణ్యతీర్థములందు, పుణ్యవంతులైన పురుషవరుల
కృపకుఁ బాత్రులగుచు నుపదేశములు గొన్న వారి మహిమ లెన్న వశముగా
దు.

వ. అట్టి పుణ్యతీర్థ పుణ్యకాలాదు లెయ్యవి యనిన.

మ. మధురా ద్వారవతీ చిదంబర మహా మాయాకురు క్షేత్రముల్
మిథిలా వంతి గయా ప్రయాగములు రామేశాది పుణ్యస్థలుల్
నిధులున్ సూర్యసుతా సరస్వతులు వేణీతుంగభద్రా కళా
నిధిపుత్రీమణికర్ణికాదినదులున్ నిశ్శ్రేయ సంస్థానముల్.

ఆ. వ్యాసపూర్ణిమలును హరివాసరంబులు, ద్వాదశులును భానువాసరములు
సంక్రమణము లర్కచంద్రోపరాగంబు, లెలమి పుణ్యకాలములు దలంప.

క. గతదోషులు మితభాషులు, జితకామ విచారులాత్మ శిష్యప్రియులున్
మతిమంతులు సతిశాంతులు గుతుకాత్మకులైన ఘనులు గురువులు దలఁపన్.

,, చిత్తమున శుద్ధిగల్గియు, మత్తత్వము లేక విగత మత్సరు లగుచున్
సత్తామాత్రంబు గనుగు, ణోత్తరులయినట్టి శిష్యు లుపదేశార్హుల్.

మ. పరమక్షేత్రములందు సాధుజన సంభావ్యైక కాలంబునన్
గురువక్త్రోదితమైన శాంకర మహాగుప్తార్థ మంత్రంబునె

వ్వరికై నర్గ శుభమోక్ష సత్ఫలదమై భాసిల్లు నెట్లన్న శం
బర రాశిస్థితశుక్తిసంపుట పతత్స్వాత్యంబుబిందుక్రియన్.

క. సలలితముగనిమ్మంత్రము, దలఁపగనుపదేశ హేమతర్పణదీక్షా
దులు లేకున్న నుజపితల, కలవడనిష్టార్థమొసగు నఘములడంచున్.

సీ. రమణీయతరమంత్రరాజంబులం దెల్ల నధికమై యొప్పు పంచాక్షరంబు
ఆగామిసంచితప్రారబ్ధపాతక హరణకారణము పంచాక్షరంబు
గనుతింప ధర్మార్థకామమోక్షములతి దక్షతనిచ్చు పంచాక్షరంబు
కౌశికాగస్త్యాది ఘనమునీంద్రులు దెల్పులక్షణాంబరయుపంచాక్షరంబు.

తే. జపపరాయణులకుసాధుజనులకెల్ల, నక్షయధనప్రదంబుపంచాక్షరంబు
పూర్వజన్మకృతానేకపుణ్యసాధ్యమగు మోక్షంబునై వపంచాక్షరంబు.

క. ఇమ్మంత్రము ప్రణవసహా, యమ్ముగ జపియింపనదిషడక్షరమగుమీ
రెమ్మెయి భజియించిననది, సమ్మతమగుశంకరునకు సన్మునులారా.

మ. కలుషధ్వాంత దివాకరంబమృత మార్గస్వచ్ఛ దీపంబుని
శ్చలతాపత్రయ దావ పావకము సంసారాబ్ధిపోతంబు ని
ర్మలకల్యాణ ఫలప్రదంబు విలసన్మంత్రాధి రాజంబునై
యలరున్ శైవ షడక్షరంబు నిఖిలార్యస్తుత్యమై నిత్యమున్.

ఆ. తారకలయందు శశియును దరువులందుఁ,
గల్పకము శైలములయందుఁ గనకగిరియు
నరయ మంత్రంబు లందు షడక్షరంబు,
శ్రేష్ఠ తరమనఁ దగుముని శ్రేష్ఠులార.

వ. మఱియు నీయర్థంబునకుఁ బురాతనంబయిన యొక్క యితిహాసంబు గలదు దానం జేసి మీసంశయంబులు దొలంగు నదిసమస్తదురిత భంజనంబును సుజన మనోరంజనంబును ముక్తినిధానాంజనంబును నగు దానిం జెప్పెద వినుండని సూతుండిట్లని చెప్పఁదొడంగె.

కాశీపురవర్ణనే.

సీ. అవనిలోఁగల్గుపుణ్యక్షేత్రములకంటె సిరిమించియుండు గాశీపురంబు
బ్రహ్మర్షి దేవర్షి రాజర్షి సముదాయసేవ్యమైయుండు గాశీపురంబు
కైవల్యసంధాయకంబునై భువనప్రసిద్ధమైయుండుఁ గాశీపురంబు
బ్రహ్మహత్యాదిపాపములుభస్మములుగా చేయుచునుండు గాశీపురంబు

మహితజలరాశిషద్యనిమజ్జమాన, పటుచరాచరజాలజల్పాంతకాల
కాలభైరవకరధృతకరిశూల, శిఖరసంస్థాపితంబుగాశీపురంబు.

క. కాశీక్షేత్రమహాత్మ్యము, గాశీకునకైనఁగమలగర్భునకైనం
గాశికునకైననెన్నం, గాశక్యముగాదునీలగళునకుదక్కన్.

గీ. కాలభైరవుండుగణనాయకుండును,
బిందుమాధవుండునిందుధరుఁడు
పార్వతీయునుగుహయుభాగీరథియుమణి,
కర్ణికయునువెలయుకాశియందు.

ఉ. ఎప్పుడుగాశికిజనుదు నెప్పుడుగాతునువిశ్వనాథునే
నెప్పుడుభైరవేశ్వరున కింపుగ మ్రొక్కుదుసందువేడ్కతో
నెప్పుడుగాంగతోయములనిమ్ముగఁదోగుదునంచుభక్తితో
నెప్పుడుఁబల్కుమానవులకీశ్వరుడిచ్చునఖండసంపదల్.

వ. మఱియును.

సీ. దిగ్గజంబులనైనధిక్కరింపగజాలుబలములుగలిగినభద్రకరులు
కమలబాంధవరథాశ్వములనెక్కసమాడుజవములుగలిగినసైంధవములు
పర్వతంబులనైనబరహసింపగజాలుమితమహోన్నతస్యందనములు
కఠీరవంబులగర్వంబుమాయించుఘనశౌర్యములుగ్గలుకాల్బలములు.

ఆ. బ్రహ్మతోనైనవాదించుబ్రాహ్మణులుభార్గవునితోనెదుర్కొలుపార్థివులును
యక్షపతితుల్యులైనట్టియార్యజనులుబలునిమెచ్చనిహాలికుల్గలరుపురిని.

వ. మఱియు నమ్మహానగరంబున కనకమయ సముత్తుంగ సౌధప్రా
కారగోపురాలులకభ్రాజమానంబును వినిత మణిమయ గృహద్వార
తోరణ వితర్దికా దేహళీకుడ్య వాతాయన కుట్టిమాలసంభ విటంక
కేతనా లంకృతంబును బ్రతిగృహ ప్రాంగణ విరచిత రంగవల్లి విరాజి
తంబునుసమస్తవస్తువిస్తార నిస్తుల ప్రశస్తవిపణిమార్గప్రదేశంబును ఘన
సారమృగమదచందన సమ్మిశ్రహిమజల పరిషిక్తరాజమార్గంబునుహారకుం
డల మణిమంజీర కంకణ కింకిణి మేఖలాది రత్నహాటక మయభూషణాలంకృత
వారకామినీనర్తన ఝుళఝుళాయమానరంగ స్థలంబు సాలరవకుళకళి
కాశ్వత్థనారంగ మాతులుంగ నారికేళ క్రముకపనస జంబీర ఖర్జూ
రమాలూరసౌవీర చందనమందారనింబజంబూకదంబాదితరుషండమండి
తోద్యానవన సముంచితకీరమయూరకోకిలారావకోలాహలంబును మాలతీ

మల్లికా శాయంతికా కురంటక చంపకాద్యనేకపుష్పవాటికాశోభితంబును గంగానదీ ప్రవాహసంభూత బహువిధ కుల్యాజల ప్రవర్ధమాన ఫలితర శాలికమలాది సస్య పరిపూర్ణంబును బకబలాహ చక్రవాక కోయష్టికా రండవ కలహంస ముఖ జలపతంగ విహారస సముల్లసత్కమలకైరవక ల్హార పరాగ సుగంధ వాసిత సలిలకాసారరమ్యంబును విశ్వేశ్వరమహో త్సవ సందర్శనార్థసమాగత చతుర్విధవర్ణాశ్రమ జననిరంతరకలకలారావ సమన్వితంబును మృదంగపటహ నిస్సాన వేణు వీణాదివాద్యహృద్యంబును నై బ్రహ్మసదనంబునుంబోలె బ్రహ్మర్షి గుణసేవ్యంబయి మహేంద్రభవనం బునుంబోలె బహు విబుధాకీర్ణంబయి మానససరోవరంబునుంబోలెసము ల్లసద్రాజహంసంబై చంద్రమండలంబునుంబోలె నమృతాస్పదంబయి నారాయణాశ్రమంబునుంబోలెజగత్పావనంబయియొప్పుచుండు.

కాశిరాజుచరిత్రము.

క॥ ఆకాశీపురమేలెడు, భూకాంతుండు శక్రతుల్యభోగుండు వినుత
శ్రీకంటుఁడు శరచందన, రాకేందుయశుఁడు కాశిరాజన వెలయున్॥
సీ॥ తనభవ్యకీర్తిదశదిగ్భామినీధమ్మిల్లములపుష్పతతులుగాఁగ
దనప్రతాపస్ఫూర్తిఁదగ చక్రవాళాద్రిపరభాగతమిస్రజాలమండప
దనసిరంతరదానధారాప్రవాహంబువలరాసులకుమహోత్సవమొనర్ప
దనరూపవిభవంబుధనదాత్మజసంతమవనేంద్రిజులకువిస్మయమొనర్ప
తే॥ దనబరణిశక్తిదిగ్దంతిఫణికులేంద్ర, జఠరకచ్ఛపములకువిశ్రాంతియొసంగ
లాలితంబుగదత్పురంబేలుచుండె, జిష్ణుసబలత్వనుండు గాశీవిభుండు॥
క॥ ఆరాజురాజ్యమతిచో, రారాతిత్రాణముడాంబరాదిరక్షో
మారీబయువిరహితమై, ధారుణీనిరుపద్రవముగదనరుచునుండెన్॥
,, ఈవిధముననాభూపతి, దేవీసహితుండునగుచుం దేజముమెభయన్
శ్రీవిశ్వేశ్వరుకరుణను, భూపాలయుంబేలుచుండెబుధులునుతింపన్,
ఉ॥ సంతతికేలయిన్నృపతి సత్త్వముడెంతయునిష్ఠఁబూనిఁగా
నింతియుందానుసువ్రతము నీశ్వరపూజలుదానధర్మముల్
శాంతికపౌష్టికక్రియలు సంయమిసేవలుసేయుచుండెడద
త్కాంతకుఁజాలునిల్చె గుతుకంబునబోరులుసంతసిల్లఁగన్॥
మ॥ భరమయ్యెన్మణిభూషణంబులు దలంపన్ గాసులావయ్యెని
ద్దురమబ్బెల్ఘుసమయ్యెదేహమునగాంతుల్మించెనాహారమున్

విరసంబవ్యోజనింగోరి కేలు నీవీబంధముల్ హెచ్చైన
తరుణీరత్నము నాటినాటికిని యంతర్వత్నియై వర్ధిల్లెన్.

గీ. నెలంతకీరీతి దొమ్మిది నెలలు నిండ,
దశమమాసంబునందు సంతసమెలపఁగా
గ్రహములొక్కట శుభదృష్టిఁ గనుచునుండ,
నవ్యగుణధన్యయొక్క కన్యకి జనించె.

వ. ఇట్లుదయించిన యక్కన్యకారత్నంబునకు జాతకర్మాది సంస్కారంబులు నిర్వర్తించి యాంభూపాలుండు పరమాహ్లాదంబున భూసుర సమారాధనంబులు కోరి భూహిరణ్యాది దానంబులు గావించి హైమవతిం గాంచిన హిమవంతుని విధంబున సంతుష్టాంతరంగుండై యుండెనంత.

క. శ్రీమతియును ధీమతియును, భామతియుననగుట జేసి బ్రాహ్మణజనముల్
నామక్రియలొనరించిరి, ప్రేమగళావతియనంగ బింబాధరికిన్.

క. ఆకన్యక నానాటికి, భూకాంతుని గృహమునందు బోషితయగుచున్
శ్రీకాంతి కలితయగుచును, జాకట బాలేందురేఖపగిది దనర్చెన్.

చ. కమలదళంబులం దెగడు కన్నులు కుందములన్ హసించు దం
తములు వినూత్న సైకత నితంబము చందురు గేరు మోమును
భ్రమరనిభాలకంబులును, బల్లవకోమలపాదహస్తముల్
సమదమరాళియానమును జక్కెర మోవియు నొప్పె నింతికిన్.

క. శైశవము తలిని మేధా, కౌశలమున గావ్యనాటకాలంకారా
భ్యాసంబులు గావించెను, గాశీవిభుకూర్మిపుత్రి గౌతుకమొదవన్. అంత,

,, వాసవముఖసురగణసం, త్రాసనకరఘనతపోవిలాసుడు యోగా
భ్యాసుండు దూర్వాసుండను, భూసురుడేతెంచె రాజపుంగవుసభకున్.

శా. దుర్వారస్వతపోబలానుభవనిర్భూతాగు డాత్రేయుడు
న్నిర్వాణప్రమదాసమేతుడు భవానీశాంశకుండైన యా
దూర్వాసుండరుదెంచినం గనిబుధస్తోమంబునున్ దానున
య్యుర్వీశుండెదురేగు దెంచె యతికభ్యుత్థానపూర్వంబుగన్.

గీ. ఇవ్విధంబున నమ్ముని కెదురునడిచి,
యర్ఘ్యపాద్యంబు లొసఁగి యగ్ర్యాసనమున
నునిచి యభివాదనమొనర్చి మనుజవిభుడు,
వినయమాధుర్యభాషల నిట్టులనియె.

మ. స్థిరసద్ధ్యాత్మకమృచ్ఛిలామయములౌ తీర్థంబులున్ దేవత
ల్చిరకాలంబున ముక్తినిత్తురు మహర్షిశ్రేష్ఠులైనట్టిమీ
చరణాంభోజపరాగలేశమున మోక్షప్రాప్తిసిద్ధించును
త్వరమార్గంబునదివ్యయోగికులచంద్రాసత్కృపాంభోనిధీ.

ఉ. ఓమునిసార్వభౌమ మహిమోజ్జ్వలమీరిటకేగుదెంచుట
న్నామదిసంతసంబొదవె నాదుగృహంబుపవిత్రమయ్యె మ
త్కామితముల్ఫలించెగదుధన్యుడమాన్యుడనైతినంచునా
భామినిబిడ్డలున్బల్కుచును బూజలొనర్చె మహామదంబునన్.

క. తదనంతరమునమునీపతి. సదమలమృష్టాన్నపానసంతృప్తునిగా
ముదమొనరంగావించియు,బదపద్మములొత్తుచుండ బార్థివుడంతన్.

వ. ఇట్లుపరిచర్యలొనరింపుచున్న యన్నరనాథునింగనిపరమానందకందళితహృదయారవిందుండయి యమ్మహామునీంద్రుండా రాజేంద్రునికిట్లనియె.

మ. ధరణీనాయకధర్మపద్ధతి బవద్రాజ్యంబుపాలింతునే
పురముల్రాష్ట్రములుద్దుర్గముల్బలముల్పూర్ణాన్నభోగంబులే
తురగానేకపగోగణంబులునుసంతుష్టంబులైయుండునే
తరుణీబాంధవపుత్రమిత్రులకుభద్రంబేకదానిత్యమున్.

క. అనియడిగినయమ్మునితో, జననాయకుడపుడు వేడ్కజనియింపగమీ
ఘనతరకారుణ్యంబున. ననిశముసర్వమునుగుశలమనిపల్కె దగన్.

ఆ. మఱియునిట్లులనెమనుజాధినాయకుం,డోమునీంద్రచంద్ర సేమమలర
నస్మదీయగృహమునందుగొన్నిదినంబు,లుండవలయుగనులపండువుగను.

క. అనిపలికియమ్మహాముని, యనుమతిగైకొలువడసియవనిపతినె
మ్మనమునసనుప్పొంగుచునిజ, తనయగలావతినిజూచితానిట్లనియెన్.

క. అమ్మావినునామాటని, 'ఱమ్మునినిమ్మునికివినయసత్కారములన్
సమ్మతముగభోజనపా, నమ్ములసంతుష్టిజేయునలినదళాక్షీ

తే. ఇమ్మహాత్ముడుదనహృదయమ్మునందు,
సంతసిల్లినజగములుసంతసిల్లు
నట్లుకావునసన్నపానాదికములం,
బూర్ణకామునిగావింపబోధలుశుభము.

క. అనిజనకుడునియమించినవినయమ్మునసమ్మతించివిలసమ్మతిని

మ్మునిసార్వభౌముఁ బ్రసుదా, వనమధ్యగరత్నభవనవాసుని జేసెన్.

సీ. ప్రతిదివసంబునుఁ బ్రత్యూషవేళలసరసపుణ్యోదకస్నానతు జేయు
ప్రకటసౌవర్ణ శాటికల్ గట్టగనిచ్చు గుసుమామోదగంధములుపూయు
తులసికామాలూరదళములనర్చించు బరిమళధూపదీపంబులొసగు
భక్ష్యభోజ్యంబులబరితుష్టిగావించు దగశీతజలములదప్పిదీర్చు.

తే. హస్తపాదాంబురుహశుద్ధియాచరించు,
నాచమింపఁగ జేయుహిమాంబువులను
మృదులశయనతలంబునఁ బదములొత్తు,
నాకళావతిలబవివేకియగుచు.

క. ఈరీతిఁగొన్నిదివసము, లారాజతనూజతమానినారాధింపన్
కారుణ్యమొదవితాపసుఁ డారమణీమణికినిట్టులని యెముదమునన్.

ఆ. బాలవిన్నుమునీనుశీలవృత్తములకు, వినయమునకునీవివేకమునకు
నిజముమెచ్చినాఁడనీకుబంచాక్షరి, నిత్తగొనుము వేగజిత్తములర.

వ. అనిపలికి.

క, అక్షీణకృపాకలితక, టాక్షామృతదృష్టిజూచి యమ్ముని చంద్రుం
డాక్షణమునవింతికిబం, చాక్షరినుపదేశ మొసఁగిచని యెయథేచ్ఛన్.

వ. ఇవ్విధంబున నక్కన్యకారత్నంబు దూర్వాస మహామునీంద్రు వలనఁ బంచాక్షరీ మంత్రోపదేశంబు వడసి నిరంతరంబు దన్మంత్రానుష్ఠాన పరాయణత్వంబుగలిగి తదేకధ్యానసమాధిలక్షణంబునఁ గాలంబుగడుపుచు విధూతకల్మషయు వినిర్మలస్వాంతయు సదాచార పవిత్రయుఁ బుణ్యచరిత్ర యునై యుండెనంత.

శా. ఆకాశీవిభుకూర్మిపట్టికిని బాల్యాతీతకాలంబునం
దాకర్ణాంతములయ్యెనేత్రములునూగారుద్భవంబందెన
స్తోకంబయ్యెనితంబమున్నతమ్ములై చూచుకంబైవక్షోజముల్
రాకేందుప్రతిమానమయ్యెముఖమున్ భ్రూవిస్ఫూర్తులయ్యెన్ గురుల్.

ఉ. బంగరుపంటిదేహము నభంబననొప్పెడుకౌను పీఁగెసం
పంగినిబోలునాసికము పాటలగంధముకెంపుమావియు
త్తుంగకుచద్వయంబు శరదుత్పలనేత్రములొప్పుచుండగా
నంగజరాజ్యలక్ష్మియన నాశుకవాణిచెలరేగె నెంతయున్.

క. ఈవిధమునవయావన, భావంబువహించియున్న భామామణికిన్

వైవాహికప్రయత్నము, గావింపఁగఁ దద్గురుండు ఘనమతి దలఁచెన్,

వ. ఇట్లమ్మహీనాయకుండు సంప్రాప్తతారుణ్యయును సకల సద్గుణగణ్యయును సర్వజనమాన్యయును సౌజన్యధన్యయు నైయున్న యక్కన్యకకుం దగినవరుం డెవ్వండగునోయని విచారింపుచుండె నాసమయంబున.

క. విధుకులనృపపాలితమై, మధుభోజాంధకదశార్హ మానితమగుచున్
బుధజనరంజనకరమగు, మధురాపురి వెలయు ధరణి మండనమనఁగన్.

మ. మదనప్రోజ్జ్వలవిగ్రహుండు మృదువాఙ్మాధుర్యధుర్యుండు దు
ర్మదవైరిక్షితిమండలేంద్రగజహర్యక్షుండు దక్షుండు శ్రీ
యదువంశాంబుధిపూర్ణచంద్రుఁడన దాశార్హాఖ్యభూపాలకుం
డుదితార్కప్రతిమానతేజుఁ డొకఁ డుండుం దత్పురం బేలుచున్.

క. ఆరాజతనయుఁ డభినవ, తారుణ్యవిలాసశౌర్యధైర్యాదిగుణో
దారుండ నిజను లెన్నఁగ, ధారుణిలోఁ బేరుగాంచె ధార్మికమతియై.

,, ఆదాశార్హమహీశుని, సాదరమతిఁ బిలువనంపి సమ్మదమొదవన్
వేదోక్తవిధివివాహము, గాదిలిసుత నిచ్చి చేసె కాశీవిభుడున్.

వ. సకలజననయనోత్సవంబుగా దాశార్హమహీపాలునకుం దనసందనయగు కళావతిని పాణిగ్రహణంబు చేయించి హయ గజ స్యందన విలాసినీ శతంబులును గోసహస్రంబులు నపరిమితంబులైన సువర్ణమణిమయాంబరాభరణంబులును నాటిగాఁగల సమస్తవస్తువులు సరణం బిచ్చినం దైకొని యవ్వధూవరులు తూర్యఘోషంబులు చెలంగ మధురాపురంబునకుం జనుదెంచి రత్నస్తంభవిభ్రాజితంబును హరిన్మణిస్థాపిత ద్వారదేహళీసమేతంబును స్ఫాటికోపల కుడ్య వాతాయన ప్రదీప్తంబును నవాశ్వత్థరసాల పల్లవతోరణమాలికాలంకృతంబును నై యొప్పుచున్న నిజశుద్ధాంతభవనంబు సకలకల్యాణమహోత్సవంబుతో శుభలగ్నంబునం బ్రవేశించి దేవతావిప్రసంతర్పణంబులు గావించి నిజసామ్రాజ్యభోగంబు లనుభవింపుచు సుఖంబున నుండిరంత.

మ. అమరేంద్రప్రతిమానభోగుఁడగు దాశార్హుండు దైవజ్ఞక్లృ
ప్తముహూర్తంబున నాటిరాత్రి నిజకాంతాసంగమాపేక్షుఁడై
కమలాప్తప్రభఁ గల్గునట్టి శయనాగారంబునన్ మల్లికా
సుమశయ్యన్ శయనించి మన్మథవిలాసుండుండె మోదంబునన్. వ. అంత

సీ. రాజమండలవిభిన్నలక్షురంగమురీతిఁ జెలఁగువిల్కాఁని రాచిల్క భాతి

మానససంచరన్మదమరాళముపోల్కి వాహిణీకాంబుదతటిద్వల్లికరణి
గగనవిష్యందనక్షత్రంబుచాడ్పున సాకారహేమశలాకచాయ
మఱియువికీర్ణతరత్నమ్మయపుష్పకముమాడ్కి దీపించుమోహినీదేవిలీల
తే. నిర్మలసువర్ణరత్నమాణిక్యఖచితభూషణంబులుదాల్చిసంతోషమొదవ
వచ్చినిలుచుండెజీవితేశ్వరునిమ్రోల, నాకళావతిదస్మనోహరతదనరి.
గీ. ఇట్లుతనమ్రోలనిలిచినయింతిఁజూచి, సంగమాసక్తిబిలిచెసజ్జనవిభుండు
ఫలుదెఱంగులబిలిచినబలుకకున్న నువిదజెయిబుట్టితిగువనుద్యుక్తుడయ్యె.

వ. అప్పుడాకళావతి పతిసంభ్రమంబెఱింగి యిట్లనియె.

శా. ఓరాజన్యకుమారచాలునిక నోహోరాకువస్నంటఁగా
పారస్త్రీకలటాదికామినులతో వర్ణింపుచున్నిర్మలా
చారంబేమియులేకనీవు మధుమాంసద్రవ్యాలోలుండవై
ధీరోదాత్తునిభంగిజేతెదవు భ్రాంతింజెందనీకేటికిక్.
చ. వ్రతములఁజేయనింతి యుపవాసములున్నవధూటిగర్భిణీ
సతియుసుదీర్ఘరోగిణియు సంగమయోగ్యలుగారుశంకర
వ్రతజపమంత్రతంత్రముల వన్నియకెక్కినదానగాననే
నతిపరిశుద్ధురాల ననువంటగశక్యమె యంచుబల్కగన్.
శా. జాయారత్నముపల్కగైకొనక హస్తస్పర్శముంజేయద
పాయఃపిండసమానమైన సతిగాత్రంబున్విలోకించి చిం
తాయత్తంబగు మానసంబునభయోత్కంపంబుసంధిల్లగా
నాయుర్వీశ్వరుడాకలావతివి మోహభ్రాంతుడైయిట్లనున్.
గీ. ఇంతినీమేనుగ్రాగినయినుపముద్ద, కరణినుండుటకిదియేమికారణంబు
దంపతులపట్లనిట్టిచందములుగలవె నాకెఱింగింపుమింతయుసలినయన
క. సతియుబతిఁడోడగూడిన, రతిజగతిసులోదయాకరంబగు భార్యా
రతిపుత్రఫలప్రదయుని, శ్రుతిపలుకగవినగలేదె సోమన్విభాస్వ.

వ. అనిపలికిన భ్రాణవల్లభునకు గళావతి యిట్లనియె.

ఉ. తపసద్వ్రతసుతపుత్రికు త్రినేత్రాంశావతారుండు మం
త్రపురాణాగమతత్వవేదియగు దుర్వాసుండుపంచాక్షరం
బుపదేశించె సకీలకంబుగను విధ్యుక్తంబుగానేనుద
జపనిష్ఠారతిచేబవిత్రనైతిక్ సర్వంసహాధీశ్వరా.
క. నీవుసదాచారుండవు, గావుదురాచారవృత్తిగలిగినకతం

భావింపనింకసద్గురు, సేవయొనర్చుటను మేలు చేకురు నధిపా.

క. అనిపలికిననయ్యంబిక, గనుగొనిపంచాక్షరంబులు కారుణ్యమునం
దనకుపదేశింపుమనన్, ఘనతాపసిపల్కె భోగినీవాక్యస్ఫురణన్.

ఉ. భర్తవునీవునీకుసతి భార్యను నేనుపదేశమియ్యఁగా
నీతిఁగఱాదునీకుగర్గమునీశ్వరు బ్రణమిల్లిభజింపుమిప్పుడ
య్యాతఁడుహెచ్చుమండునిన్నుసుకృతాత్మునిగానొకసారి చూపతత్క్రియా
స్ఫూర్తిమహామహుండుకృతపుణ్యుఁడునీకుపదేశకుండగున్.

క. కలుషంబులనపగోర్కులుఫలియింపఁగ దెలియఁ బుధాశకుఁడస్మ
త్కులగురువరనిభజించిన, దెలియఁగఁబంచాక్షరోపదేశ మొనంగున్.

గీ. అనుచువిన్నవించియావిభావరియందు, దంపతులుమహాముదంబుమీఱ
జనిరిగర్గమౌనిసదనంబుజేరంగ, నితరజనములెవ్వరెఱుగకుండ.

క. భగవన్మహామునిశతమ, ద్వర్గునిసంభావితాపవర్గునిస్పృహం
సద్గుణానిరతశీతాఘుని, గర్గమహామునివరేణ్యుఁ గాంచిరివారల్.

క. కనిభక్తిశ్రద్ధలుదోపఁగ, దనపదములకెఱఁగియున్నదంపతులగనుం
గొనియాశీర్వదించిమునివర్యుఁడు, ఘనభావములనిట్టులనియె కారుణ్యమునన్.

క. ఈరేయిభవచ్ఛిష్యా, కారంబుబరిత్యజించి కౌతుకమొదవ
న్నీరిచ్చటికరుదెంచిన. కారణమదియేమొ తెలుపఁగాదగుమాకున్.

వ. అనియడిగిన నమ్మునీంద్రునితో గళావతియిట్లనియె మహాత్మా యిమ్మహీపాలుండు ప్రాకృత పురుషుండును సదాచార వర్జితుండునయి యుండు గావున మీరలిప్పుడీ నృపాలునకుం గటాక్షించి భోగమోక్షప్రదంబును నిహపరసాధకంబును బరమ పవిత్రంబును షడక్షరరాజంబునయి నశైవపంచాక్షరం బుపదేశింపవలయు నట్లయిన నితండు కృతార్థుండగు నాగామిసంచిత ప్రారబ్ధంబులయినదుష్కర్మంబులుం దొలంగుసకలశుభంబులుం బ్రాప్తించినట్లుగా బ్రసాదింపవలయునని విన్నవించిననమ్మౌనిసమ్మోదమధురభాషణంబుల కలరుచు నట్లసేయుదునని సమ్మతించిన

సీ. ఆరాజమిథునంబునమ్మౌనితోడ్తోయమునానదీసమీపమునకేగి
వనజాక్షితత్తీరముననుండనియమించి భూపాలుసంకల్పపూర్వకముగ
నఘమర్షణస్నానమాచరింపగజేసి లలితవిభూతిఫాలముననలది
సిద్ధాసనస్థుగాఁజేయుచునిజపాద తలముననతనిసహస్తములనునిచి
మౌనివర్యుండువిధ్యుక్తమార్గముననుహస్తమస్తకసంయోగమాచరించి.

శైవపంచాక్షరోపదేశంబొనర్చె, గరుణ వెలయుంగ దాశరథధరణిప కి.

క. అంతటనజ్జనపతియే, కాంతమతిం దేవదేవు గజచర్మధరుం
గంతుద్వేషిణిమదిలోఁ, జింతింపుచునిష్టజపము సేయుచునుండెన్.

వ. తదనంతరంబు.

శా. శ్రీకంటుం గిరిజాసమేతుమదిలోఁ జింతింపుచున్నిష్ఠతోఁ
భూకాంతుండు జపింపగా దనసముద్భూతంబులై వాయసా
నీకంబుల్ శతకోటిసంఖ్య వెడలె న్నిర్దగ్ధపక్షంబులై
కాకారవము జేయుచుం బడియె నక్కాళిందిమధ్యంబునన్.

గీ. ఈమహాశ్చర్యమంతయు నేర్పడంగ. జూచియాదవవీరుండు చోద్యమంది
తమకులాచార్యునకువందనములు సేసి విస్మయంబుగ నీవార్త విన్నవించె.

క. నావిని మునివరుఁడిట్లను, భూవల్లభ జూచి నీదుపూర్వభవకృతం
బై వెలయు గలుషసముదయ, మీవాయసతతియగుచు నిట్టుల వెడలెన్.

క. పంచాక్షరమంత్రంబు జపించినమాత్రమున పాపబృందములణగున్
నించుక యనలము సోకను, దంచితమగు తూలరాశి దగ్ధము గాదే.

వ. అట్లుకావున సదాశివానుగ్రహంబు నిమ్మహామంత్రరాజంబు ప్రాప్తంబయ్యె దానం జేసి నివు ధర్మశీలుండవై తివి గావున నీవింక భవద్దేవీసహితంబుగా సమ్మదంబున సుఖంబుండుదువు భవద్వంశంబున భగవంతుండైన శ్రీవిష్ణుండు కృష్ణాభిదానంబున నవతరించు మీకులంబు పావనంబగునని చెప్పి యారాజదంపతుల నాశీర్వదించి వారలం దోడ్కొని క్రమ్మఱ నిజనివాసంబునకు వచ్చిన యమ్మహామునీంద్రు చరణంబులకు బ్రణామంబుగావించి యవ్వధూవరులమ్మహాత్మునియనుజ్ఞ వడసి.

మత్తకోకిల. రాజదంపతులీవిధంబున రాజసంబు జనింపగా
రాజధానికి వచ్చి క్రమ్మఱ రాజరాజని శాంతవి
భ్రాజితంబగు వాత్మసౌధము రాజహంసె సముల్లస
ద్దేజము ల్వెలయుంగ జొచ్చిరి ధీరచిత్తముల్వొప్పగాన్,

శా. ఆకేళీగృహమందు బుష్పమయ పర్యంకప్రదేశంనన్ బు
రాకాచంద్రముఖిన్ సరోజనయనన్ రంభాంగనారూపకుం
రాకన్ జందనచంద్రశీతలను వేడ్కన్ గౌగిటన్ జేర్చె నా
భూకాంతుండు గళావతిన్ గుణవతిం బూర్ణప్రభాపన్నతిన్.

వ. తదనంతరంబున.

శా. లలితకళాభిమర్శనములన్ గిలిగింతల గౌగిలింతలం
గిలకిలనవ్వు నవ్వుచును నిడుద కీల్జడ వేటుల గుబ్బపోటులన్
బలుమొనకాటులన్ జతురబంధములన్ వదనాది
చుంబనంబుల బరితృప్తులై రపుడు పుష్పశరాసనకేళినిర్వృతిన్.

వ. ఇవ్విధంబున నాదంపతులు పరస్పరప్రేమానురాగంబుల సుతరసౌఖ్యంబు లనుభవించుచు బరిపూర్ణమనోరథులై యుండుసమయంబున.

చ. తెలతెలనయ్యె దూర్పు సలుదిక్కుల సంతమసంబు విచ్చె జెం
గలువలు మోడ్చె దమ్ములు వికాసత జెందె బదాయుధధ్వను
ల్నలువుగ ఘటిల్లె గగనంబున జిక్కులు మాసె శీతలా
నిలములు వీచె జక్కవలు నెమ్మదినుండె సహాముఖంబునన్.

గీ. సకలదేవర్షిసంఘ ప్రశస్యమాన, దివ్యతేజంబు వెలుగ మందేహదనుజ
సమితి తాటోపహృత్సదర్పనమసంగ, నుదయశైలంబుపై దోచె నుష్ణకరుడు

వ. అయ్యవసరంబున.

చ. శివపదపద్మచింతనము జేయుచు మాగధవందిపాఠక
స్తవముల దూర్యఘోషముల సామబృంహితవాజిహేషికా
రవముల మేలుకాంచి రిద రస్మితవక్త్రములొప్ప మేదినీ
ధవుడు తదీయపత్నియును దత్పరివారములుల్లసిల్లగన్.

సీ. నిద్దురమేల్కాంచి నిర్మలచిత్తుడై మహనీయ విధ్యుక్తమార్గమునను
స్నానసంధ్యాద్యనుష్ఠానజపంబులు గమలబాంధవనమస్కారములును
బంచాక్షరీమంత్రపఠనంబులాదిగా గలిగిన సత్కర్మములనొనర్చి
భూసురాతిథిదేవపూజలు గావించి మృష్టాన్నపానసంతృప్తుడగుచు
మహితవర్ణాశ్రమాచారమార్గములను, దప్పకుండగ ధారుణీతలమునందు
బ్రబలచాలింపుచును నిజరాజ్యమేలె, ధర్మచరితుండు దాశార్హధరణివిభుడు
బహువత్సరముగ నేలెను, బ్రహ్మపుత్త్యాదిమునులు ప్రస్తుతిసేయన్.

చ. ప్రతిదివసంబు శంకర జపవ్రతమంత్రపరాయణత్వస
మ్మతియును గల్గి భర్తయెడ మజ్జనభోజనపానతల్పస
త్కృతులముదంబొనర్చుచును దియ్యనిమాటలనాదరింపుచున్
జతురతనాకళావతియు సమ్మదమొప్ప మెలంగె రక్తిన్,

గీ. తానుగురుసేవ జేసి కృతార్థయయ్యె, నాదనమనోవల్లభు బుణ్యతముని జేసె
నుభయవంశంబులను దోసయుద్ధరించె, నాకళావతిసాటి యెవ్వరైన గలరె.

శా. మంత్రంబు శివస్వరూపము దూరీభూతతాపత్రయం
బామోదప్రదమార్యసన్నుతము తర్కార్థప్రదీపంబు శ్రీ
రామాగస్త్యమహర్షిలోక భజనార్హంబై నపంచాక్షర
శ్రీమంత్రంబు నమశ్శివాయ యనుచున్ జింతింపుడశ్రాంతమున్.

క. ఈకథయాకర్ణించిన, బ్రాకటముగ భక్తితో డబఠియించిన సు
శ్లోకులగు మానవులకును, శ్రీకంఠుడొసంగు నెపుడు సిరులు శుభంబుల్,

వ. అని యిట్లు సూతుండు శౌనకాది మహామునులకు శైవ పంచాక్షరీమహాత్మ్యం బెరింగించిన విని సంతుష్టాంతరంగులై వెండియు శివకథాశ్రవణకుతూహల తత్పరులై శివమహాత్మ్యంబు లెఱింగింపుమని యడిగిన.

మత్తకోకిల. చంద్రశేఖర సత్కృపాకర చంద్రికాధవళాంగ ని
స్తంద్రవైభవ మానిరంజన దక్షయాగవిభంగ నా
గేంద్రభూషణ భక్తపోషణ కేశవప్రియ హేమశై
లేంద్రకార్ముక దేవదేవ మహేశ్వరా భవశంకరా,

క. అంబరాపురాధినాథన, దంబరచరవినుతపాత హరిణాంకధరా
స్తంబేరమదనుజాంతక, సాంబసదాశివ గిరీశ సకలాధీశా.

మాలిని. రవిశశిశిఖినేత్రా రాజరాజైకమిత్రా
భువనభరణసూత్రా పుణ్యభాస్వచ్చరిత్రా
భవహరపురజయిత్రా ప్రస్ఫురచ్ఛుభ్రగాత్రా
శివపరమపవిత్రా శ్రీధవాసీకళత్రా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్ర కరుణాకటాక్ష వీక్షణ సమాలబ్ధ గీర్వాణాంధ్రభాషాకవిత్వ కళాధురంధర బడగలవాటికన్నడ వంశపయఃపారావార రాకాసుధాకర ఆశ్వలాయన సూత్ర భారద్వాజసగోత్ర శ్రీధరమల్లె అయ్యనార్య తనయ సూరిజన విధేయ వేంకటరామనామధేయ ప్రణీతంబయిన బ్రహ్మోత్తర ఖండంబను మహాపురాణంబున నందిష్టదేవతా ప్రార్థనంబును పంచాక్షరీ చరితంబు సూతమునీంద్రసంవాదంబును గాశికానగర వర్ణనంబును దూర్వాసాగమనంబును గళావతీవివాహంబును దాశార్హ భూపాలునకు గర్గమహామునీంద్రుండు పంచాక్షరీ మంత్రంబు నుపదేశించుటయు బంగారు ప్రభావంబును నను కథలుగల ప్రథమాశ్వాసము.

సంపూర్ణము.

శ్రీహయగ్రీవాయనమః.

బ్రహ్మోత్తరఖండము - ద్వితీయాశ్వాసము.

శ్రీపార్వతీమనోహర, చాపాయుధ హృదయకమల షట్పదభూభృ
చ్చాపమహేశ్వరలసదం॥ బాపురవర పార్థివేశ ప్రమథగణేశా.

వ, దేవా యవధరింపు మశేష పురాణ కథా కథన దక్షుండైన
సూతుండమ్మహామునుల నవలోకించి వెండియు నిట్లనియే.

చ- మునివరులారమీరిపుడు ముక్తినిదానముదివ్యభోగసా
ధనముజయప్రదంబు దురితప్రకారాపహారంబుపుణ్య వ
ర్ధరముధిసద్విమోచనము రమ్యతంబునునైనఘాలలో
చనునిమహత్వమెన్నదను సంతసమందుచు నాలకింపుడీ.

శా, ఆయుర్వర్ధనమైరుజాపహరమై యారోగ్యసంధాయినై
శ్రీయుస్సాధకమైతపఃఫలదమై క్షేమకరంబయిసదా
ప్రాయశ్చిత్తము లేనిపాపముల బాపంజాలునుపైశ్లోకగా
థాయుక్తంబగు తన్మహత్వము ప్రమోదంమెప్పగా దెల్పెదన్.

ఉ. భాసురదాంతి భయుభక్తులతో నెవరయినమాఘమా
సాసితపక్షసమ్మిత మహాశివరాత్రి చతుర్దశీలస
ద్వారదేశలందు నుపవాసము జాగరణంబొనర్చినన్
మోసములేకవారలు ప్రమోదతగాంతురు శంభులోకమున్.

గీ, కేవలముగమాఘకృష్ణచతుర్దశి, శివునకాగమాభిషేకములును
బిల్వపూజనములుప్రియముననొనరించి, జాగరూకవృత్తిసలుపవలయు,

క. కమలభవాదిసుపర్వులు, శమదమసంపన్నులైనసంయమివరులున్
విమలాభిషేకపూజా, క్రమములశివరాత్రివ్రతముగడుపుదురెలమిన్.

వ. ఈయుద్ధంబునకు నొక్క పుణ్యంబయిన యితిహాసంబుగలదు దా
నం జేసిమీమనంబులకు నిశ్చలజ్ఞానంబుదయించు నదియును బ్రకృష్టకలుష
భంగంబును బ్రహ్మాష్టసుజనాంతరంగంబునై యుండు దానిం జెప్పెద నా
కర్ణింపుండని సూతుండుమ్మునీంద్రులకు నిట్లని చెప్పందొడంగె,

మిత్రసహోపాఖ్యానము.

శా. శ్రీకల్యాణపరంపరాన్విత రాజీవాప్తవంశోద్భవా
నేకక్షత్రియపాలింబు నృపభూయిష్ఠంబు విద్విద్వరా
నీకాభేద్యము విశ్వకర్మకృత మానీంద్రప్రజాపూర్ణమై
సాకేతంబను రాజధాని వెలయున్ సర్వంసహామండలిన్.

క. ఆపురమునకధిపతియై, దీపించుకకుత్స్థవంశతిలకుఁడు విగలత్పా
పుఁడు మిత్రసహుండను, భూపశ్రేష్ఠుఁడు మహేంద్రభోగము వెలయన్.

శా. వాపీకూపతటాకసేతువన దేవాగారనిర్మాణ దీ
క్షాపారీణుఁడనేకయాన కరణశ్లాఘ్యుండు విహితా
టోపచ్ఛేదకుఁడాన్మపాలుఁడు వనాటుల్గొల్వ నానామృగ
వ్యాపాదస్పృహ నేఁగుఁగాననులకు దివ్యాస్త్రాగ్నిజ్వాలలత్పాణియై.

ఉత్సాహ. భూరిశౌర్యుఁడాన్మపాల వుండుగోరకాం
తారవీథులందుఁగలుగు దారుణంబులైన కం
టీరవాచ్ఛభల్లవృకటి ద్వీపాదిసంచర
త్క్రూరదుష్టసత్వములను గూల్చెసాయకంబులన్.

వ. ఇట్లు వనంబులోనం గల్గు దుష్టమృగంబుల సమయించుచున్న సమయంబున నొక్కరక్కసుంగని వానినొక్క నిశితశరంబున విగతప్రాణునింగావించిన దత్సహోదరుండగు దానవుండు కైతవంబున సూపకారవేషంబు దాల్చివచ్చి యారాజుం గాంచి బద్ధాంజలిపుటుండై రాజేంద్రా యేను నానావిధ విచిత్రపాకక్రియానిపుణుండ నిన్ను సేవింపఁగోరి యిటకుంజనుదెంచితినని విన్నవించిన భూవిభుండది యథార్థంబుగాఁదలంచి వానిందోడ్కొనివచ్చి నిజమందిరంబునందుఁ బాకాధ్యక్షునింగా నియమించి యుండెనంత.

సీ. ఒకనాఁడు ధరణీశుఁడకలంకమతితోడ మృగమాంసమునన్న పైత్రకము జేయ
సంకల్పమొనరించి శ్రద్ధాసమేతుఁడై నిజపురోహితు నిమంత్రితుని జేసి
భోజనంబిడు వేళ బాలసుడిండికిఁబుద్ధి నవ్వసిష్ఠునకు నరామిషంబు
వడ్డించిన నెఱింగి వసుధీశుపై నల్గి తనకయోగ్యంబైన మనుజపిశిత.

ఆ. మిడిసిన దుర్మతివీవు దైత్యుఁడవుగమ్ము, పొమ్మని శపింప నారాజపుంగవుండు
నిరపరాధుండుగావున గుఱునకలిగి యపుడు ప్రతిశాపమిచ్చెదనని తలంచి.

క. కోపంబున జలములుగొని, శాపంబీఁ దలఁచియున్న సమయంబున నా

భూపాలునివారించెను, శాపింపకయుండనతనిసతిశాంతమతిన్.

వ. అప్పుడమ్మిత్రసహుండు నిజభార్యానుకూలుండుగావున దద్వాక్యంబునకు సమ్మతించి కులగురుండగు వసిష్ఠమహామునీంద్రునకుబ్రతి శాపంబిచ్చుటమాని తనధర్మపత్నితో నిట్లనియె.

క. ఈపగిది నేధరించిన, శాపోదకమిప్పుడెచ్చటజల్లుదుననినన్
నీపదములనిడుకొమ్మని, యాపణతివచింపనాతడట్లయొనర్చెన్.

గీ. అటులగావింప నమ్మానవాధిపతికి, దజ్జలస్పర్శనమున బాదములుగమలె
గాననదియాదిగాగలోకంబునందుఁ బరగెనాతడుగల్మాషపాదుడనగ,

ఉ. అంతటనవ్వసిష్ఠుడు మహామతినాత్మసమాధిఁజూచి గో
రంతయురాజునందునపరాధము లేమి యెఱింగియమ్మహీ
కాంతుఁడురాక్షసత్వమెసగ న్నవిలోపలద్వాదశాబ్ద ప
ర్యంతముసంచరించిమనుజాధిపుఁడవునని పల్కెఁక్రమ్మరన్. అంత.

సీ. గురుశాపమునఁజేసిఘోరరూపముదాల్చి క్రూరుఁడై నిజరాజ్యదూరుడ
గుచుఁగలుషభావము జెందికల్మాషపాదుండుగహనంబుఁజేరినిష్కరుణు
డగుచు,మృగపక్షిపశువులాదిగజంతువులఁబట్టిసమయించివానిమాంస
ములుదినుచు, గాలంబుగడపుచుగతినత్యమునవుండి యొకనాడుక్షుత్తు
చేనోర్వలేక. తే. యశనమొక్కింతసేమియునమరకున్న, నొక్కచోవిప్ర
మిథునంబునొప్పఁగాంచి, యడ్డముగవచ్చితత్పత్నియరచుచుండఁ, గిను
కనాద్విజుబట్టిభక్షించెనపుడు.

క. తదనంతరమునదత్సతి, మదయంతీరమణుదనుజమానవనాథున్
మదమత్తునిగనుగొనితా, నదయుతశోకాభిభూతయైయిట్లనియెన్.

పంచచామరము. తపస్సమాధిఁజెందియున్నతాపసేంద్రుమత్పతిం
గృపావిహీనబుద్ధిఁబట్టి మ్రింగితీవుగావునన్
నృపాధమాభవ త్సతింబరిగ్రహించునంతటన్
వ్యపేతజీవితుండవౌదువంచు నిచ్చెశాపమున్.

వ. ఇట్లు కల్మాషపాదునకు భూసురాంగన శాపంబిచ్చిపతికళ్యాంబులతోడన హుతాశనదగ్ధయైదివంబునకుజనియెనంత నా భూకాంతుండు ద్వాదశాబ్దంబులు నిండిన రాక్షస భావంబు బరిత్యజించి క్రమ్మర మానుషత్వంబువహించి నిజపురంబునకువచ్చి గురుజనానుజ్ఞాతుండై రాజ్యంబు సేయుచుండెనాసమయంబున.

క. సురతేచ్ఛనవిభుఁడునిజ, తరుణిన్ రాఁబనుపనదియుదగ్రంబగుభూ
సురవనితాసాపస్థితి, నెఱిఁగినివారింపనుండె నింతునగోష్ఠిన్.

ఆ. అట్టులగుటచేసి యారాజుననుమతిశిష్యుడైన యవ్వసిష్ఠమౌని
యుతసిధర్మ్మపత్నియందశ్మకుండను, సుతునిగలుగజేసెసుభములలర.

శా. ఆభీలద్విజ భామినీప్రకట శాపాత్తిప్రతిన్వాసితా
కోభోగోరమణింవినాయనెడు పల్కూహించినిస్సంగుడై
యాభూమీసుడినన్యభుక్తమగురాజ్యంబున్విసర్జించిసా
రాశ్రిభ్యాసత్వముజెందిభూమిదిరుగన్ యాదృచ్ఛకుండై చనెన్.

మ. సకలలోకీతలనాయకుండుధరణీ సంచారముజేయుచోఁ
ప్రకటాభీలకరాళదంష్ట్రిలునుదుర్గంధాంగగుప్యేశముల్
వికటభ్రూకుటిఫాలముందనరగా వెన్వెంటనేతెంచుకా
శికదుస్తారకనొక్కభీకర పిశాచింగాంచెమార్గంబునన్.

గీ. అట్టిదుష్పిశాచమారాజు చేసిన, బ్రహ్మహత్యయనెడుబాలకంబు
వానివెంటనంటెవసుధనెవ్వాతినైన, పూర్వజన్మకృతముపొందకున్నె.

చ. కుటిలపిశాచిగన్పడిన గుండెలుఝల్లు మనంగభూవరుం
డటునిటుచూచిభూగుని వనాంతరసీమలతిక్రమించి యు
త్కటతరభీతినేగుచును దైవవశంబునగాంచెనొక్కచోఁ
జటులతపోధురంధరుని సంయమివిద్యమహాత్ముకౌతమున్.

వ. ఇట్లుకని సవినయంబుగా దండప్రణామంబాచరించి ముకుళిత కరకమలుండై యున్నయన్నరపతితోనకౌతమ మహామునిందుండిట్లనియె.

మ. నరనాథోత్తమనీవాకండవిటు గాంతారప్రదేశంబులం
దరుగంగారణమేమిరాజ్య భరణత్యాగంబుగావించి నీ
పురమున్ రాష్ట్రముభద్రమానిజవధూపుత్రాళికిన్ క్షేమమా
పరిణామంబెభవత్పవిత్రధానతతికిన్ బంధుప్రియశ్రేణికిన్.

క. మానవనాయకమ్మృదుస, న్మానవచప్రియుతనిఖిలమానవపతియూ
మానవుడవుసామాన్యవు, మానవుడవెతలపనీవుమహితవిచారా.

చ. అనిననరేంద్రుడిట్లనియె నాథిమనీంద్రభవత్కృపారసం
బునసతతంబురాజ్యబల పుత్రకళత్రసుహృజ్జనాళిక
త్యనుపమసౌఖ్యముల్గలుగు నైనను మత్కృతకల్మషంబుదా
కనలిపిశాచరూపమునఁ గన్పడుచున్నదిభీషణంబుగన్.

క. గోమేధములొనరించితి, గ్రామంబులతో రథాశ్వకరివరముక్తా
దామాదికదానంబులు, భూమిసురోత్తములకొసగిపుణ్యుడనైతిన్.
ఉ. చేసితిదానధర్మములు చేసితిదీర్ఘజలావగాహము
ల్చేసితిసువ్రతంబులునుజేసితి భూరితరాశ్వమేధముల్
చేసితిదేవపూజలును జేసితినైనమునీంద్ర తొల్లినే
జేసినఘోరపాపమునశింపకయున్నది యేమిచెప్పుదున్.

వ. అదియునుంగాక యఘాపహరంబులైన ప్రాయశ్చిత్తంబులనే
కంబులొనరించితి నైన నిమ్మహాదుష్కృతంబునకునిష్కృతిగలుగనేరకున్న
యది మహాత్మా కారుణ్యసముద్రుండవగు నీప్రసాదంబునంజేసికృతార్థుం
డనగుదునీబ్రహ్మహత్యా పిశాచంబు వరులకు నగోచరంబై మదీయదృష్టి
పథంబునంబడి భర్జింపుచు వెనువెంటనంటియున్న యదివిపత్సముద్రంబున
మునింగియున్న నన్నుంగడతేర్పనావయుంబోలెభవత్సందర్శనంబుసిద్ధించె
నిప్పిశాచంబుదొలంగునట్లుగాననుగ్రహింపవలయునని ప్రార్థించిన యారా
జుంగటాక్షవీక్షణంబులనిరీక్షించి యగ్గౌతమమహామునీంద్రుం డిట్లనియె.

క. ఓకాకుత్స్థకులేశ్వర, సాకేతపురాధినాధ చయ్యననీవీ
శోకంబుమానియిప్పుడు, గోకర్ణస్థలికిజనుముకుశరముగలుగున్.

వ. అది యెట్టిదంటేని.

గోకర్ణస్థలమహత్వము.

ఉ. శ్రీకంఠప్రియమందిరంబు సుకృతక్షేత్రంబు నానాసుప
ర్వాకీర్ణంబుశుభప్రదంబు బహుపాపారణ్యదావాగ్నియా
గోకర్ణస్థలమందుజేసును భవద్ఘోరాఘమున్వాయునిక్కం
తేకైవల్యముగింగరామలకమై దీపించుధాత్రీశ్వరా.
క. గోకర్ణరాజహరుడు, గోకర్ణశయానసకుడుకోపతిసుతుడున్
గోకర్ణస్థలవాసుడు, గోకర్ణాశనతురంగగురుడొసగుసిరుల్.
శా. స్వర్ణస్తేయము బ్రహ్మఘాతము, సురాపానంబుగోహత్యయున్
వర్ణాచారవిసర్జనంబుగురు నథ్యాసక్తివై సూన్యముం
బ్రూణాహంకృతియుంగృతఘ్నతయునాబోలస్వైరుపాళిగో
కర్ణక్షేత్రమ్ము జేరినంతసెవిదగ్ధంబై చనున్నూప్సరా.
ఉ. రావణకుంభకర్ణముఖరాక్షసకోటిభగీరథాదిరా
జావళియున్ మతింగలుగు యక్ష యక్షపతంగ మహోరగాదులుం

దేవతలున్మునీశ్వరులు దిక్పతులుండ సమాచరించియు
ద్దేవుని సన్నిధిస్థలులఁ దీరఁగ నిల్పిరనేకలింగముల్.

క. విలసితమగు గోకర్ణ, స్థలమహాత్మ్యంబు లెన్నఁదరమే రికి త
చ్ఛిలలెల్ల లింగములు మఱి, జలములు తీర్థములు సుమతింపన్.

క. అళికాక్షుండు శివుండు బహు, బలుఁడన నాకారింత ప్రత్యాతాఖుండై
వెలసెను నాగోకర్ణ, స్థలమున బ్రహ్మాండభాండ తనువు వెలుంగన్.

మ. అవనీపీఠము వారిహాకిలశంబాకాశలింగంబుకై
రవిబంధుప్రసవంబినేందుశిఖసేత్రంబుల్ త్రయీవర్త్రిమ
ర్ణవతుందంబుకుభృద్భుజాయురవజాండస్వచ్ఛదేహంబదో
భువనాంఘ్రిద్వరక్ మహాబలుడు దాబొల్పొందు విశ్వాకృతిన్.

వ. మఱియు నమ్మహాబలదేవు మందిరంబునకు బ్రహ్మేంద్రోపేంద్రులును వసు రుద్రాదిత్య విశ్వేదేవ మరుద్గణంబులును జంద్ర సూర్యాది గ్రహంబులును విమానారూఢులయి పూర్వద్వారంబున సేవించియుందురు మృత్యు చిత్రగుప్త పావక శమన పితృప్రముఖులు దక్షిణద్వారంబున సేవింపుచుందురు వరుణుండు గంగాది మహానదులుం దానును బశ్చిమద్వారంబున భజనంబు సేయుచుందురు భద్రకర్ణియును సప్తమాతృకలును, చండికాదిదేవతలును నుత్తరద్వారంబున గొలిచియుందురు విశ్వావసు చిత్రరథ మేధాది గంధర్వులు గానంబు సేయుచుందురు రంభోర్వశీ మేనకా తిలోత్తమాద్యప్సరసలు నమ్మహాదేవుని సాన్నిధ్యంబున నర్తనంబులు సలుపుచుందురు వశిష్ఠ కశ్యప కణ్వ విశ్వామిత్ర దత్తాత్రి భరద్వాజ జయిముని జాబాలి మరీచ్యాంగీరస నారద సనక సనందనాది మహామునీంద్రులు తదుపరి భాగంబున ధ్యానంబు గావింపుచుందురు యతి బ్రహ్మచారి స్నాతక వ్రత జటావల్కలాంబరధారులును యోగులును త్వగస్థిమాత్ర శరీరులైన తాపసులును నా చంద్రశేఖరు నారాధింపుచుందురు దేవ గంధర్వ కిన్నర కింపురుష చారణ సిద్ధ విద్యాధర గరుడోరగ భూత భేతాళ యక్ష రాక్షసులును జంద్ర సూర్య విద్యుత్ప్రతీకాశంబులైన విమానంబు లెక్కియా వృషభధ్వజు ముందట నాడుచు బాడుచు జయజయశబ్దంబులతో స్తోత్రంబు లాచరింపుచు యథేష్టభోగంబు లనుభవింపుచు నిత్యానందంబున సుఖంబుందురని చెప్పి యగ్గౌతమ మహామునీంద్రుండు వెండియు నార్జునకిట్లనియె.

ఉ. అంబుజగర్భుఁ గూర్చి తపమంటిన వేళ మహాబలాఖ్యలిం

గంబుభక్తిసల్పిదశకంఠుఁడుపూజయొనర్చెనట్లపే
రంభకుమారకేశవపురందరమన్మథభద్రకాళికా
బ్జాంబుజసంభవాదులునిజహ్వాయ లింగముల్నించిరచ్చటన్.

క. ఫణిపత్న్యులాపుత్రిక, మణినాగానంతశంఖమారాదిమహా
ఫణిరాజులుఫణివైరియు, ఫణిభూషణునిలిపిరచటబహులింగములన్.

క. తొల్లియగస్త్యమహాముని, సల్లలితంబయినతపము సలుపుచుగౌరీ
వల్లభువిభక్తివలనను, ముల్లోకంబులునుతింతుముదమందున్నృపా.

క. కాకుత్స్థలయేమిజెప్పుదు, గోకర్ణమునందుకోటికోటులులింగా
నీకంబులుగలవన్నియు, శ్రీకంఠమయంబులగుటసిద్ధముసుమ్మీ.

క. ఇలవేల్పులలోసమహా, బలదేవుండాతలపసార్వభౌముఁడుసర్వ
స్థలములలోగోకర్ణ, స్థలముఖ్యంబుమూఁడుజగములయందున్.

క. నీలగ్రీవుఁడుశంభుఁడు,హాలాహలభక్షణుండుహాబులుఁడుధర
న్నాలుగుయుగములయందును నాలుగువర్ణముల వెలయునరనుతచరితా.

వ. అదియెట్టులనిన కృతయుగంబున శ్వేతవర్ణంబును త్రేతాయుగంబున రక్తవర్ణంబును ద్వాపరంబున పీతవర్ణంబును గలిగియుగంబున కృష్ణవర్ణంబును గలిగియుండు,

గీ. మాఘకృష్ణచతుర్దశిమహితబిల్వ, పత్రిశివలింగముదుర్లభములునా
లునొక్కచోటనుసమకూడియుండెనేని, మనుజులకుముక్తికరతలామలకము

గీ, రయు.భానుశీతభానుభౌమసౌమ్యసురేజ్య,వారయుక్తదర్శవాసరముల.
పశ్చిమాబ్ధిదోఁగిపరమేశుభజియిన్చ, నరులదుష్కృతములబొరయరెందు.

క. అతిశయభక్తిశ్రద్ధా, యుతులైయెవరైననచటనొనరించుజప
వ్రతదానతర్పణక్రియ, యతిసూక్ష్మంబైనమేలువైఫలియించున్.

ఉ. సంగరభీమనీమదినిసంశయమందకయ్యాశ్రియుంపున
త్సంగముబన్నాసణీకృతభుజంగముదేహశశాజితాభ్రిమా
లింగముభక్తపుష్కరపతంగముహుంకృతిమాత్రసర్జితా.
సంగముపాపభంగము మహాబలనామకదివ్యలింగమున్.

వ. అనిచెప్పిమఱియు నమ్మునీంద్రుండు రాజునకిట్లనియె.

సీ. కోసలేశ్వరవినుగోకర్ణమునసుండి యరుగుదెంచితెనిప్పుడతిముదమున
నాస్థానంబుసనొకయాశ్చర్యమైనట్టి చరితంబుగంటినీశ్వరకృతంబు
లక్ష్యంబుగాయుగనంతనీకుజెప్పెదనాలకింపుముచిత్తమలరుచుండ

మాఘమాసమునవిమలకృష్ణపక్షచతుర్దశియందుసంతోషమొదవ.

తే. నమ్మహాబలదేవోత్సవమునుజూడ, సకలదేశంబులందుండిజనులుగూడి
సద్విజక్షత్రియాదికసర్వజనులు, చేరజనుదెంచిరచటికిశీఘ్రమతిని.

శా. సౌరాష్ట్రాంగ కళింగవంగ శకపాంచాలాంధ్ర కర్ణాటకా
శ్మీరద్రావిడచోళపాండ్య కురుకాశీదేశభూపాలకుల్
భేరీధంధణదంధణార్భటులు శోభిల్లంగనచ్చోటికిం
జేరన్వచ్చిరిడోలికార్విరద వాజిస్యందనారూఢులయి.

శా. శాండిల్యాత్రిమరీచినారదగ వసిష్ఠవ్యాసకాత్యాయను
ల్మాండవ్యాశితకణ్వకుత్సశుక రామాగస్త్యదూర్వాసులన్
చండాంశుప్రతిమానతేజులగు విశ్వామిత్రమైత్రేయమా
ర్కండేయాదులు నేము జేరితిమి గోకర్ణేశుపేక్షింపగన్.

చ. యతులును బ్రహ్మచారులును గృహస్థవనస్థులువీతభర్తృక
సలుతులువారకామినులు జారవధూటులుధూతికాజన
ప్రతితులుసంగులంధులును బౌద్ధులుసిద్ధులుయోగులాదిగా
సతనియుతాయుతప్రయుత సంఖ్యలుగాజనుదెంచిరొక్కటన్

గీ. అంతమధ్యాహ్నసమయకృత్యములుదీర్చి వేడ్కనొక్కతరుముచ్ఛాయ
క్రమిచ్చినైభవంబులు మెఱయనివచ్చునట్టిప్రజలగనుగొంటిమీక్షణపర్వము

క, కను. ఇలోనవృద్ధయనుచం, డాలియునంధయునుగటిపచ్చరయుతయున్
లాలామూత్రపురీషక, రాళాంగియునైనయొకవరాకినిగంటిన్,

చ, క్రిమికులసంకులవ్రణయు ఖిన్నమనస్కయుకుష్ఠరోగజ
శ్రమయునుఘ్రాణశోణితరస ప్రపిదూషితవిగ్రసంధియ
క్షమయుబహుక్షుధార్తయు జగత్ప్రతిమానవయాచమానయుం
గుమతియులోష్టపాణియును కుత్సితరూపియునైచరింపుచున్.

క. ఇకటములమలమూడుచు, తేకువచెడిచేతులొగ్గిదీనత్వమునం
గాకముగతిపోవుచు, గోకర్ణక్షేత్రజనులగుయ్యదదొడగెన్.

సీ. బంధుమిత్రజ్ఞాతి పతివివర్జితురాలననుబ్రోవరయ్యయోమనుజులార
కూడునన్నము లేని కులహీనురాలను నను బ్రోవరయ్యయోమనుజులార
కట్టవస్త్రము లేనికష్టజీవనురాలననుబ్రోవరయ్యయోమనుజులార
దుర్గంధదూషితదుష్టవిగ్రహురాలననుబ్రోవరయ్యయోమనుజులార

ఆ, భోగశూన్యురాలరోగపీడితురాల, నన్ను బ్రోవరయ్య నాథులార

దిక్కుమాలినట్టిబక్కమానవురాల, కరుణచేయరయ్య సరసులార
చ. పురహరుపాదపద్మములపూజయొనర్చినదానమే
శ్వరునిదినంబులందునుపవాసముసల్పినదానగానుశం
కరుమనీయలింగముల కన్నుల జూచినదానగాన మో
నరవరులారనన్నువిడనాడకనన్నుమబెట్టికావరే.
సీ. శ్రీపార్వతీనాథుజింతింపనేరని దౌర్భాగ్యురాలనోధన్యులార
పంచాక్షరీమంత్రపఠనంబొనర్పని పాపాత్మురాలనోపుణ్యులార
చంద్రశేఖరకథాశ్రవణవర్జితనైన దారిద్ర్యురాలనోధీరులార
రజతాద్రినిలయునిభజనంబుసేయని భిక్షుకురాలనోదక్షులార
ఆ. కానువిసములనుకలనయిననియ్యని, కష్టురాలనన్నుగావరయ్య
మేలుజేయరయ్యమీకుమ్రొక్కెదనయ్య, ధర్మమియ్యరయ్యధనికులార.
గీ. అనుచుదల్లడించునంజలియొనరించు, సకలదిక్కులందుసంచరించు
చేదతీచురాలుపేరాకటనుజిక్కి, వేడదగనివారివేడుచుండు.
క. ఈవిధములవర్తింపగ, నావేళమహేశ్వరవ్రతారాధకులై
మేనంకదిరిగినను సం, భావించకసన్నిడరుప్రజలెవ్వారల్.
గీ. ఆప్రదోషకాలమందుదూతుకడొకండు, భిక్షమనుచుబెట్టెబిల్వదలము
లవిపరిగ్రహించియశనంబుగాకున్న, రాలమీదబడగనేలవైచె.
గీ. అంతనాసమాలియచ్చోటనుండక, యొనరగాలిగుడికినుత్తరమున
సారిదీపవ్వెలించిశోషించిశోషించి, చెడుగురండదిక్కతజీవియయ్యె
ఉ. అంతటపార్వతీరమణు నాజ్ఞశిరంబునదాల్చినిర్మల
స్వాంతులుశాంతులున్సకలసద్గుణవంతులునుల్లసద్యశో
వంతులునైనసల్లురుశివప్రియకింకరులాక్షణంబధీ
మంతులువచ్చిరంచితవిమానముగొంచుదిశల్ వెలుంగగన్.

వ. హారలువిభూతిరుద్రాక్షమాలికాధారులును మణిమండలబా జితగండభాగులును త్రిశూలఖట్వాంగధారణులునుదివ్యతేజోవిరాజమానులునైచనుదెంచుచున్నసమయంబున.

క. పొంకంబుగనేనచటని, రంకుశగతివచ్చు వారిననులాత్మకులన్
బంకజబాంబదతేజుల, శంకరకింకరులగంటెజగతీనాథా.
క. కనిభయభక్తులువినయుల్, బునుదోపగవారిజూచిపుష్పకధరులై
చన్నుదెంచినమీరెవ్వరు, చనియొరేచ్చుటికిననినసమ్మతిదనరన్.

క. గగనముననుండిదమనె, మ్మొగమునజేరునవ్వులొప్ప మోదముతోడన్
నగజారమణునికింకరు, లాగినిట్లనిపలికిరతిమృదూక్తులు వెలయన్.

ఉ. ఇంతకుమున్నుమీరు తగనచ్చటనుండగ నేగినట్టి యా
యంత్యజులాలదెమ్మనుచు నాజ్ఞయిడెం బరమేశ్వరుండు సు
స్వాంతుడుభక్తరక్షకుండు పారకృపాబలరాశిగావునన్
సంతసమొప్పదాని గొని సన్నిధికేగెదమయ్య గమ్మరన్.

క: అనియీవిధమున జెప్పిన, ఘనతరచారిత్రమాలికాధారకులన్
మనసిజహరకింకరులం, గనినేనిట్లంటి వెరపుగలిగినమదితోన్.

క. క్రతుశాలకెక్కదనునే, క్షితలంబుననీచమైనకుర్కురముననుం
బతితకుజండాలాంగన, కతిదివ్యవిమానమెక్కనర్హతగలదే.

ఉ. వ్రతములుజేసెనోనదుప వాసముసల్పెనోశంభునామముల్
మతిజపియించితీర్థముల మజ్జనమాడెను తానధర్మము
ల్క్రతువులొనర్చెనోయిపుడ కారణమెట్లువిమానమెక్క న
మ్మతముగనర్హతయ్యె కసుమాలఘమాలకుదుష్టశీలకున్.

చ. చలిపందిళ్ళొనరించెనో తెరువులన్ సత్రాన్నముల్పెట్టెనో
కొలకుల్ద్రవ్వెనొ వంకరాచ్యుతులకున్ గుళ్లెమింనిర్మించెనో
స్థలరాజంబులకేగిషోడశమహాదానంబులున్ జేసెనో
భళిరేయిట్టివిమానమెక్కనగునే పాపిష్ఠచండాలికిన్.

శా. నిత్యానిత్యవివేకముల్గలిగెనో నిష్ఠారతింజెందెనో
సత్యోక్తుల్ప్రచరించెనో శివకథాసల్లాపముల్చేసెనో
స్రుత్వాచార్యులవిశ్వసించెనో ముముక్షుత్వంబుసాధించెనో
యత్యంతాఘవిదూషితాంగికి విమానారోహణంబర్హమే.

క. ఈవార్త తెలియబలుకం, గావలయుమహాత్ములార కారుణ్యమునన్
శ్రీవిశ్వేశ్వరుమహిమలు, భావింపగజగములందుబరమాద్భుతముల్

వ. అనియడిగిన వారలు తద్వృత్తాంతంబంతయునీకుం దెలియం
జెప్పెదము వినుమనియాశివకింకరులిట్లనిచెప్పందొడంగిరి.

సీ. గౌతమమునిచంద్రదీకిలదొక్కనరితెరిదువినుపింతుమడనీవువినుముతొల్లి.
కలనివొక్కరుడుయిక్ష్వాకులసంభవుండైనబ్రాహ్మణ్యుడాగమపారవేది
యావిప్రునకపత్న్యైమెపుట్టెనొకకన్య యదిరూపవతియననతిశయిల్లు
నటపూటపూటకినవయువస్ఫురణచేబెరుగుచునుండనత్తరుణిచూచి

తగినవరునకిచ్చి తజ్జనకుండు వే, దోక్తవిధివివాహ మొనరజేసి
నంతగొన్ని దినములగిగినపిమ్మట, దైవనిహతిజెందె దానిమగడు. అంత.

మత్తకోకిల. వాలుగన్నులు హాలుదచన్నులు పటుత్వమైనపిరుందునీ
లాలకంబులు కెంపుమోవియు నబ్జరాగకరాంఘ్రులుం
బాలచంద్రునిబోలుచక్కని ఫాలదేశముగల్గియా
బాలికామణియొప్పుచుండెడు భానజాస్త్రముకైవడిన్.

క. కామాస్త్రంబులకోర్వక, కామినినిర్లజ్జయగుచు గతశేముషియై
కాముకులగూడి నిరతము, కామక్రీడలజరంచెగామాతురయై.

శా. ఆపిశ్లిష్టయు సంగసంగరవినోదాంచద్భుజంగాళితో
గ్రీవాశ్లేషణచుంబనాదిసురత క్రీడావిశేషంబులం
దావర్తింపగ నంగనాకర్మగతి నంతర్వర్తినైయున్నచో
నావామాక్షు బరిత్యజించిరి తదీయజ్ఞాతిబంధుప్రియుల్.

క. అంతటనక్కులటయుదే, శాంతరములనుండ ధనికుడగునొకవృషలుం
డెంతయునయ్యింతింగని, భ్రాంతింగొనిచని యొదన భవనంబునకున్.

తే. శూద్రనాథుగూడి సురతభోగాసక్తి, నహరహంబుబంధనాతిగతుల
మద్యపానములనుమాంసభక్షణముల గాలమొక్క రీతిగడపుచుండె.

క. తరుణీమొకరేయి మధుమద, పరవశయై మేషమాంసభక్షణపరతం
గరవాలముగొనిచనియెను. గోటీయలువత్సంబులున్న గోష్టంబునకున్.

క. చనితామసమున నాడు, ర్వనితయు మేషంబటంచు వత్సముఖండిం
చిననదియాక్రోశింపగ, వినిశివశివయనుచునుడివె విహ్వలమతియై.

మ. కులటాగ్రేసరియీగతిన్ మదమునం గోవత్సమున్ జంపి దో
హలభావంబెసగన్ దదర్ధ తనుమాంసాహారముం జేసి చం
చలతంజిక్కినభాగమట్లునిచి హాశాదూరాలమేతెంచి యి
క్కాలధిక్కవడ్సముజంపెనని యాక్రోశించి చాటెన్ బురిన్.

క. దానివిని పౌరులందఱు, నానిశియే తెంచి వత్సమారసితథ్యం
బౌననితలచుచు విస్మిత, మానసులై మరలబనిరి మందిరములకున్.

వ. ఇవ్విధంబున నాకాంత కొంతకాలంబు శూద్రనాయకుం
గూడియథేచ్ఛావిహారంబులవర్తించి కాలవశంబున గృతాంతుపురంబు
నకుజనిన సమవర్తియు దాని దుష్కృతంబులు చిత్రగుప్తునలననెఱింగి
దుగ్ధాబ్ధిఘోరంబుంచిన నదియును కాలసూత్రాసిపత్ర దారుణయంత్రతప్త

పాషాణ శూలారోహణ వైతరణీ కుంభీపాక మహారౌరవాది ఘోరనర
కంబు లనుభవించి దండధరుశాసనంబున గ్రమ్మర మర్త్యలోకంబునందు
జండాలయోనింబుట్టి జాత్యంధయు గుష్ఠరుజాక్రాంతయు గ్రిమి సంకుల
వ్రణయును బంధువిహీనయు క్షుత్పిపాసాతురయు నుచ్ఛిష్టాన్న భోక్త్రి
యునై భిక్షాటనంబు సేయుచు సంచరింపుచుండెనని యాచండాలి పూర్వ
జన్మవృత్తాంతంబు జెప్పినవిని యాశ్చర్యంబునొంది యాశివశంకరులంజూ
చి యేనిట్లంటి.

క. ఏయేకర్మంబులచే, నీయంతకిసంభవించె నిదురవస్థల్
యేయనుభవనివిహ్మాలకు, శ్రీయుతమగుశివపదంబుజేరగలిగెన్.

వ. అనియడిగిన నమ్మహాత్ముసిట్లనిరి.

సీ. అన్నదానవిహీనమైనదోషంబున క్షుత్పిపాసార్తయై యొసగుచుండె
కామాంధయైకన్నుగాననికతమున జాత్యంధయైయిది సంభవించె
గోవత్సమాంసనిషేవనంబునజేసి దానుదర్శించెజండాలయోని
స్వైరిణియైయథేచ్ఛావిహారముసల్పు ఫలమునననయ్యె దౌర్భాగ్యరాలు
విధవయైజారవిద్యల వెలసెగాన, గుష్ఠరోగాదిపీడలగుందుచుండె
వృషలసంపర్కమునజేసివిషమవృత్తి, దద్వ్రణక్రిమిబాధలదగిలియుండె.

శా. హాలాపానముమాంసభక్షణము నత్యాసక్తిగావింపహృ
చ్ఛూలాదిప్రరుజావ్యథల్గలిగి విక్షోభింపుచున్ ధాత్రిన జం
డాలత్వంబుభజించెనువ్రతము లిష్టాపూర్తముల్లేమియా
నీలాంగారకవర్ణయిట్లుతిరిగెన్ నిర్భాగ్యరాలైధరన్.

సీ. శ్రీకరంబగుమాఘకృష్ణచతుర్దశీదినమిది శివరాత్రియనగబరగు
నీపుణ్యదినమునసీహిసకులజకు సశనదూరవయుబిల్వార్చనంబు
సంఘటించెనుగానజన్మాంతరార్జిత దోషసంఘంబునిశ్శేషమయ్యె
నదియటులుండబుణ్యక్షేత్రమగు నీస్థలంబునవిడిచెబ్రాణంబుగాన
బహుతరామేయపుణ్యవైభవము జెంది,
భద్రకరమైనకైవల్యపదమునొందె
దేవదేవునికరుణచేనీవిఘ్నాస,
మొక్కగానసహర్షరాలయ్యెనివ్వదూటి.

మ. అలగోవత్సముదుంచుచో శివశివాయంచున్మహాభీతిచే
బలికెంగావునదన్మహామహిమచే పాపాత్మురాలైనని

ర్మలకై వల్యము నొందెనీశ్వరుకృపన్మౌనీంద్రయద్దేవు నీ
శ్చలభక్తిం భజియించు మర్త్యులకు మోక్షప్రాప్తిగాకుండునే.

వ. అని యాచండాలిపూర్వవృత్తాంతంబంతయు నెఱింగించి యా శివకింకరులాక్షణంబున నయ్యింతి నద్దివ్యవిమానంబున నెక్కించుకొని శివలోకంబునకుం గొనిపోవుచుండ నదియును ననేక దివ్యాంబరాభరణ భూషితయు హరిద్రాసుగంధ విలేపితాంగియు ఘుమంఘుమితామోదపుష్పదామయు దివ్యతేజోవిరాజమానయునై యనుభూతంబులైన జన్మంబులు దలంచ తలంచి చండాలసంబంధంబైన దుష్కర్మభరంబందుబోయెనీదివ్యశరీరంబేరీతి బ్రాప్తంబయ్యెనో హా పరమేశ్వరు మహిమంబుఁ దెలియ శక్యంబె మహానుభావుండు పత్రమాత్రసంతుష్టుండై మత్పూర్వకృతంబులైన దురితంబులం బరిహరించి నిజసాయుజ్యంబొసంగెనని యాశ్చర్యంబు నొందుచు గంధర్వగానంబు లాకర్ణింపుచు విద్యాధరకీర్తనంబు లాలోకింపుచు బరమానందంబున విమానారూఢయై శివలోకంబునకుంజని యీశ్వరసాన్నిధ్యంబున సుఖంబుండెనని చెప్పినవిని గౌతమమహామునీంద్రునకుం గల్మాషపాదుండిట్లనియె.

క. నిటలాక్షుఁడు శంభుఁడు ప్ర, స్ఫుటముగ నత్యల్పభక్తిసులభుఁడు దలపన్
జటిలతరయుక్తి శివలోకం, బటువంటిది తెలియబలుకుమిద్ధచరిత్రా.

శివలోకప్రభావము.

చ. అనినమునీంద్రుఁడిట్లనియె నజ్జనవల్లభుఁజూచి భూవరో
వినుము సజ్జనామరణవేదనలాకలిదప్పులాశలున్
ఘనతరశోకమోహములు గష్టములెవ్వియు లేకసమ్మదం
బునవసియింపగల్గుకృత పుణ్యులకున్ శివలోకమెన్నగన్.

మ. ఇనచంద్రాగ్నితటిత్ప్రభాపటల మెందేనిం బ్రకాశింపదో
మునులున్ సిద్ధులు సొంగు తెచ్చుటను సమ్మోదంబుతో నుందురో
జనసందోహములందు జేరిన బునర్జన్మంబు లేకుండునో
యనపాయస్థితినుండు నెద్దియదియే యాశంబులోకంబగున్.

క. గురుభక్తులు విమలాంతరులు, కరణులు సాధులు పరోపకారులు కరుణా
పరులు నుబరతత్వజ్ఞులు, చిరకాలంబుందురదియె శివలోకమగున్.

వ. అని తెలియబలికి యారాజుంజూచి నీవింక నాలస్యంబుచేయ వలదు సత్వరంబుగా గోకర్ణక్షేత్రంబునకు జనుముని దుష్కృతంబు

ఁడంగు నైహికాముష్మిక ఫలంబులం గెడపు భగినిష్యత్కాలంబున భవదన్వ
యంబున భగవంతుండైన నారాయణ దేవుండు శ్రీరామనామంబు నవత
రింపంగలఁడు దానం జేసి భవదీయవంశంబునకుఁ బునరావృత్తి రహితంబ
యిన బ్రహ్మలోకనివాసంబు సిద్ధించునని యానతిచ్చి తాపసోత్తముండు
నిజాశ్రమంబునకుం జనియెనంత.

శా. ఆకల్మాషసదుండు గౌతమ మునీంద్రాజ్ఞాప్రకారంబునన్
గోకర్ణంబున కేగి యందుని విగళద్ఘోరాఘసంఘుండై
శ్రీకంఠున్ శివుని ద్విజాత మణునిన్ సేవించి తాఁ గ్రమ్మరన్
సాకేతంబున కేగుదెంచి నిజరాజ్యంబేలె ధర్మస్థితిన్,

క. కువలయనాథుండీగతిఁ బ్రవిమలమతి రాజ్యమేలి భక్తిపరుండై
శివుదలఁచుచు నంతంబున, శివలోకంబున వసించె సిద్ధసుతుండయి.

క, గోకర్ణ మహిమయుతమగు, నీకవిత యెవ్వరైన విన్న నెవరు జదివినన్
బ్రాకటవిభవాన్వితులయి. శ్రీకంఠుని పదమునను వసింతురు వారల్.

వ. అనియిట్లు సూతుండు శౌనకాది మహామునులకుం జెప్పిన విని
సంతోషభరితాంతఃకరణులయి క్రమ్మర సూతునకిట్లనిరి.

క. సుజ్ఞానివి నిఖిలపురాణజ్ఞుండవు రోమహర్షణాతనూభవ విని
ప్రజ్ఞాబలమతి విస్మయి మజ్ఞులు దెలియరు భవన్మహత్త్వము దలపన్.

క, స్ఫురితంబులు బహుసంపద్భరితంబులు శుభకరములు భర్జితనానా
దురితంబులు పరమేశ్వరు, చరితంబులు వినిన జన్మసాఫల్యమగున్.

వ. అనియడిగిన యమ్మునులకు సూతుండిట్లనియె.

దీపకళికా ప్రధానప్రభావము.

గీ. అసితసితపక్షములచతుర్దశులయందు,
దీపమాలికలర్పించు ధీరమతులు
మహితసుజ్ఞానులగుచు సామ్రాజ్యపదము,
జెందియుందురు శ్రీసాంబశివుని కృపను.

వ. ఇందులకు వక్త్రశ్రోత్రమనోరంజనంబయిన యొక్క యితిహా
సంబుగలదు దానిం జెప్పెద నాకర్ణింపుండని సూతుండమ్మునుల కిట్లనియె.

దాశరాజు చరిత్రము.

గీ. జనమనోహరమగుచు నిషాదమనఁగ, నొక్క దేశంబు మహితమై యొప్పుచున్న
దద్విషయమేలుచుండును దాశరాజు, నామధేయంబు గల్గి సంతపరుండు.

గీ. అనిమిషాధినాథుండు హర్షమొసగ. హరిణనయనను ముద్వతి యనగ బర
గు రాజకిస్యకి రివరియించి తేజమలర, లీలనిజదేశమేలిమి పాలింపుచుండె

శా. ఆదాశక్షితిపాలుం డెంతయును భక్ష్యాభక్ష్యలోలుండు మ
ర్యాదాతీతపథప్రవర్తనుడు శిష్టాచారహీనుండు స
ద్వేదప్రోక్తబహుక్రియారహితుడున్ స్వేచ్ఛావిహారుండు నా
నాదుర్జాతికులాంగనారతుల నానందించు నెల్లప్పుడున్.

చ. మఱియు యభూవరుండు శివమందిరగోపుర మంటపంబులున్
స్థిరమతితో రచించి హితచేష్ట సహస్రఘటాభిషేకముల్
సురుచిరదీపమాలికలు సొంపుగ బిల్వదళార్చనంబులున్
సరసమహోత్సవంబులును సల్పు మహేశ్వర భక్తియుక్తుడై.

క. ఈరీతి నివర్తింపగ, నారాజుం జూచి సంశయాత్మకయగుచున్
ధీరమతి దత్కళత్రం, బీరసమున నిట్టులనియె నేకాంతమునన్.

క, భూపాల దురాచార, వ్యాపారము గల్గి నీవు వర్తింపుచు గౌ
రీపతి చంద్రకళాధరు. శ్రీపరమేశ్వరుని భక్తి సేవింతువొగిన్.

సీ. జననాథ వినుము భూజన నింద్యమగు దురాచారంబు నీకెట్లు సంభవించె
నటమీద మూఢులకతిదుర్లభంబయిన యీశ్వరభక్తి నీకెట్లు కలిగె
నేవేళ లంధ్రైన నిలనయిక పత్యంబు గలుగునే దీపాంధకారములకు
నటుగాన సువివేక మవివేకమును రెండు నొకచోట నీయంద యునికిఁ జేసి
యిది విచిత్రంబటంచు నామదికి దోచె,
దీనికల రూపు జెప్పి సందేహము దు
పనుమ ప్రార్థించి యడిగిన యాత్మమహిషి
యగు కుముద్వతితో నిట్టులనియె విభుడు,

క. వినునే పూర్వభవంబున, మును పంపానగరమందు ముదము దలిర్పన్
శునకము నై వరియింపుదు, ననిశంబును దున్న పారణాశక్తమతిన్.

క, ప్రతిగృహము నెపుడు దిరుగుచు, నతిశయజనభుక్తశేష మాతురమతినై
గతుకుచు వీధులనుండుచు, గతిపయ సంవత్సరములు గడపితి నచటన్.

గీ. అంత నొకమాస శివరాత్రియందు బౌరు,
లాశ్రితావనుడగు విరూపాక్షుగుడికి
నరిగి యున్నతాభిషేకంబు లాచరించి
దీపమాలికలొసగిరి తేజమెసగ.

న్నివలెనడుగన్నేరరు, భావిభవంబులను దెలియ బలికెద వినుమీ.

గీ. పద్మదళనేత్రి యీయాగామిభవమునందు, సింధురాజనధాత్రి బ్రసిద్ధిగాంతు
సృంజయేశ్వరపుత్త్రివై చెలగి నీవు, నన్ను బతిగా గ్రహించెదు సన్నుతముగ.

క. అరయ ద్వితీయభవమున, సౌరాష్ట్రాధీశుడనగ జనియింతు భువిం
గూరిమిగ గళింగరాజుకు, మారికవై నను వరించు మనియెదు తరుణీ.

క. బంధురచతుర్థభవమున, గాంధారప్రభుని నన్ను ఘనమాగధివై
గంధగజయాన ప్రేమము, సంధిల్లగ గూడదీవు నరసతమీ ఱన్.

చ. వనజదళాక్షి పంచమభవంబున నేను నవంతిరాజనై
జననము నొంది బాహుబల సంపద పెంపు వహించి యుండ నీ
వలసమలీలభానుతదశార్ణ మహీపతి కూర్మిపుత్త్రివై
నను వరియింపగా గవనునారత మోహపరీతచిత్తవై

మ. మరల న్షష్ఠభవంబునందు దగ బ్రహ్మావర్తదేశంబునన్
ధరణీనాథుడనై జనించి చెల్వొందం ధాత్రి బాలింపుచుం
దర నీవుయ్యాలివంశమున కన్యారత్నమై నట్టిమ
త్కరపద్మగ్రహణంబొనర్పగల నత్యంతానురాగంబునన్.

సీ. పద్మాక్షి వినుము సప్తమజన్మమున నేను పాండ్యరాజనై ధాత్రి బలుచుం
పద్మవర్ణాభిఖ్య బరగి దానక్షాత్రసాహసధైర్యాదిసద్గుణముల (డు
బద్మమిత్త్రప్రభ భాసిలుచుండుదు వైదర్భివై నీవు వన్నెకెక్క
వసుమతియను పేరవర్ధిల్లి భోగసౌందర్యాతిశయముల దనరుచుండు.

తే. నంత సకలార్థవిదులు దేశాధిపతులు, వచ్చియుందురు నీ స్వయంవరమునకు
కెలుప్రమీజంగదమయుంటి నలునిదూడ్కి, నను వరింతువు రాజనందనుల విడిచి

మహాస్రగ్ధర. అంతన్ గాంధారసాళ్వాద్యఖిలనృపతులున్ హైహయుల్ మాగ
ధంఘుల్ కుంతపాసాంకశోత్ర్యద్గురుతరశరధులై ఘోరవంక్రామకాంక్షం
బంతంబుల్ మీఱ భేరీపటహపటహాలసద్ధ్వానకృతుల్ నన్ను ముట్టం
దంతిప్రాముఖ్యసేనాతతి గొలువ మహాయోధాములై వత్తురల్కన్.

శా. చండాటోపత జుట్టుముట్టిన పరక్ష్మాపాలురన్ తీక్ష్ణకో
దండజ్యాపవిముక్తతీవ్రశరసంధానాతులంజేసి వే
దండస్యందనఘోటకాదుల సహాయాద్యద్దోర్బల స్ఫూర్తిచే
ఖండీభూతుల జేసి తెత్తు సిను ధక్కారావము ల్మ్రోయగన్.

గీ. అంతనగరంబునకువచ్చి హర్షమెసగ
క్షేమ శుభలగ్నముననిన్ను బెండ్లియాడి
యశ్వమేధాదియాగంబులాచరించి
బ్రాహ్మణులకిత్తు విత్తమపారముగను.

వ. ఇవ్విధంబున సకల ప్రజాను రంజనంబుగా బహువర్షంబులు రాజ్యంబు బాలించి యనంతరంబున నిజనందనునకు బట్టంబుగట్టి తపోవనంబునకుంజని యచ్చట నగస్త్య మహామునిం గాంచి వినయంబునఁ బ్రణమిల్లి యమ్మహాత్మునివలన నాత్మవిజ్ఞానంబునవడసి కొంతకాలంబునకు దేహంబులువిడచి పునరావృత్తిరహితంబైన శివలోకంబున శివసాయుజ్యంబునొంది యుండుదుము అటుమీదటజన్మంబులేవని భవిష్యత్కాల వృత్తాంతంబులుఁ జెప్పినవిని యాకుముద్వతి మహైశ్వర్యంబునొంది పరమేశ్వరప్రభావం బింతఁ యొప్పునేయని యగ్గించిన నిజవల్లభుండైన దాశార్హుం బూజించి యితండు సర్వజ్ఞుండనితలంచి వెండియు సమ్మానవతియిట్లనియె.

క. శ్రావంబెక్కడవిమల, జ్ఞానంబువహించినఖిల సామ్రాజ్యంబు
ల్దానొందిశివపదంబున, నానందముతోవసించుటద్భుతమెరయన్.

వ. అనిపలికి తదనంతరంబున నాదంపతులు మహాదేవుండైనశ్రీవిరూపాక్షునారాధింపుచు ననేక సంవత్సరంబులు సౌఖ్యంబులనుభవించి మఱియు నప్తజన్మంబులు రాజ్యంబుపాలించియత్యంతంబున శివసాయుజ్యంబునొందిరని చెప్పి సూతుండిట్లనియె.

క. నదమలమగునీచరితము, జదివినవ్రాసినను వినినజనములుబహుసం
పదలనుభవించిశాంకర, పదమునవసియింతురెపుడుభద్రాత్మకులై.

క. శివుడేదేవుడుజీవుడు, శివుడేబంధుడుగురుండుశివుడేపరుడున్
శివుడేరక్షకుడరయగ, శివుడేతారకుడుసకలజీవులకెల్లన్..

గీ శివునకర్పితముగజేసినధర్మంబు, స్నానదానయుగముజపముతపము
గొంచమైననదియుకోటిశతాధిక, గుణితమగుచుమిగులగోర్కులొసగు.

గీ. సిద్ధభక్తితోడశివునకర్పించిన, పత్రపుష్పమూలఫలజలాదు
లల్పమైననదియునల్పఫలంబిచ్చు, సంశయంబువలదుసత్యమరయ,

క. తనసుతునంకైనపార్థిత, ధనమందునుగలుగుప్రీతి దనరగశివపూ
జనమాచరించువారల, కనిశముఇష్టార్థసిద్ధియగుటబ్బురమే.

సీ. శంభుపూజించుహస్తంబుహస్తంబులు శివకథవిన్నశ్రుతులుశ్రుతులు

శివవందనము చేయు శీర్షంబు శీర్షంబు ప్రమదేశు గీర్తించు రసన రసన
చిత్తజారి భావించు చిత్తంబు చిత్తంబు దేవదేవు నెఱుంగు తెలివి తెలివి
భవునకు వనగొన్న పదములు పదములు త్రిపురాంతకుని జూచు దృష్టి దృష్టి
భూతనాథుని పైఁ గల బుద్ధి బుద్ధి, భర్గు మహిమల నుడివిన పలుకు పలుకు
విశ్వనాథుని దెలిపెడు విద్య విద్య, హరుని యెడ భక్తి గలిగిన నరుడు నరుడు.

చ. పురుషులు షండులంగనలు పుల్కసహూణకరూశకాదిసం
కరజనశీలవృత్తులడుగఁ బని లేదెవరైన పార్వతీ
శ్వరు భజనంబొనర్చిన నవారితసంసృతిబంధముక్తులై
దురితవిదూరులై ముదముతో వసియింతురు శంభుసన్నిధిన్.

క. అని మునులకు సూతుండి। ట్లను నీయర్థంబునకు మహాద్భుతము సనా
తనమగు నొక యితిహాసము! వినుపించెద వినుడు మీరు వీనులు దనియన్.

చంద్రసేనమహారాజు చరిత్రము.

ఉ. సజ్జనసంశ్రితంబు బలశాసనపట్టణసన్నిభంబు సం
పజ్జలజేక్షణామణినివాసము సాత్రవరాడభేద్యమై
ముజ్జగమందు బేరుగ సమున్నతగోపురధర్మహర్మ్యమై
యుజ్జయనీపురంబు దగు నొప్పుచునుండు వసుంధరాస్థలిన్.

ఉ. ఆనగరంబునందు గుసుమాస్త్రసమానుడు లబ్ధసత్తసం
తానుడు మార్గణాలయ నిధానుడు శాత్రవవాహినీతమో
భానుడు భవ్యకాంతి హిమభానుడు దుష్కలుపాటవీబృహ
ద్భానుడు చంద్రసేనుడను పార్థివుడేలుచునుండు నెప్పుడున్.

క. ఆభూపతి నిజరాష్ట్రము। వైభవమున నేలుచుండు వసుమతి గహపీ
డాభీలమహోత్పాత। క్షోభరిబులు లేకయుండె సుస్థిరలీలన్.

ఉ. బంగరుగొండ ధైర్యమున భవ్యపయోధిగభీరమందు సా
రంగధరుండు రూపమున రాముడు బాహుబలంబునందు చం
డాంగదు డంబికాధవపదాంబుజనిశ్చలభక్తి నౌరరా
సింగము చంద్రసేననృపశేఖరు బోల్పగ లేరు ధారుణిన్.

గీ. ఆనృపాలుండు సతతమభ్యాగతులకు। యోగులకు సిద్ధులకును వైరాగులకు
సర్థికులకును గోరిన యర్థవితతి। నిండు వేడుక నొసగుచునుండు నంత.

ఉ. సారవిభూతిలేపనము జారమృగాజినశాటి దండమున్
గారుడలింగము న్మెఱయ గా శివయోగికులావతంసుడౌ

ధీరుడు మాణిభద్రుడరుదెంచె మహేశ్వరపాదభక్తియు
ప్పారగ జంద్రసేనజనపాలుని జూడ దయార్ద్రచితుడై.

మాణిభద్రుండు చంద్రసేనమహారాజునకు
జింతామణి నిచ్చుట.

ఉ. వచ్చిన యోగివర్యునకు వందనకృత్యములాచరింపుచున్
మచ్చిక మాటలాడుచును మజ్జనభోజనపానశయ్యలన్
హెచ్చుగ బ్రీతిసేయుచును నభీష్టగతిం దనరారనాత్మలో
మెచ్చి యొసంగె రాజునకు నమేయమునూత్నము దివ్యరత్నమున్.

గీ. ఇట్లు శివపారిషదముఖ్యు డిద్ధయశుడు
మాణిభద్రుండు దీప్తమామణి యొసంగి
చంద్రసేననృపాలు హస్తంబు పట్టి
యిష్టసల్లాపములతోడ నిట్టులనియె.

క. సంతతము దాల్పుమిదియ। త్యంతశుభంబులనమేయ ధనములొసఁగు
శ్రీమంతంబనియా నృపునకు। జింతామణిమహిమ జెప్పి శివయోగి చనన్

క. ఆరాజు దివ్యమగు చిం। తారత్నము గళమునందు ధరియించి మహా
ధారుడు కౌస్తుభధరుఁడగు। నారాయణునట్లు వెలిగె నరనుతుడగుచున్,

చ. రవినిభమైన యమ్మహిత రత్నము సోకినయంతమాత్రనే
ప్రవిమలకాంచనంబులగు పన్నగసీసకతామ్రలోహలో
ష్టవములటుండనిమ్ము మునిసత్తములార తదీయసుప్రభా
లవపరిమిశ్రవస్తువులు లాలితహేమమయములయ్యె.

క. క్ష్వేళాహారుండ భవుడు। వ్యాళవిభూషణుడునైన వరదునకు మహా
కాళేశ్వరునకును మహా। కాళికి నారాజసేవ గావించుచు దగన్.

ఉత్సాహ. చంద్రశేఖరోల్లసత్ప్రసాదలబ్ధరాజ్యుడై
చంద్రసోదరీకటాక్ష జాతభోగభాగ్యుడై
చంద్రచంద్రికాపటీర సౌమ్యకీర్తిశాంతుడై
చంద్రసేనుడుర్వి యేలె నమ్మదంబు వర్ధిలన్.

ఉ. సాంద్రయశోవిశాలుడును సత్యవిరాజితభారతీహరి
శ్చంద్రుడు కార్తికేయనిభశౌర్యుడు మందరతుల్యధైర్యని
స్తంద్రుడునైన యా నృపతి సత్తము వైభవమేమి చెప్పయ
క్షేంద్రమహేంద్రసంపదల కెక్కుడునై విలసిల్లు నెంతయున్.

గీ. ఇవ్విధ బునసామ్రాజ్య మేలుచుండ। దేవలబ్ధానుభవమని తెలియలేక
నతనివిభవంబు సర్వంబు నపహరింప। మనితలంచిరి యన్యదేశాధిపతులు.

శా. సౌరాష్ట్రాంగకళింగవంగకురు పాంచాలాంధ్ర గాంధార పుం
పీఠావంతికరూశకేకయశకాభీరాదిభూపాలకు
ల్వీరాగ్రేసరులొక్కటై యుత్తమున పృథ్వీభాగమల్లాడగా
దారేతెంచిరి చంద్రసేనవిజయార్థంబు బద్ధాటోపులై.

చ: ధరణీతలంబు గ్రక్కదల దారలుడుజ్జనమావరాగమం
దిరముణగ నృభూమిధర పఙ్క్తి చలింపదిశాముఖంగ
ఝోత్కరములు మ్రొగ్గనప్పుడు గదాముసలక్షురికాసికాధను
శ్శరధరులై తనీయులగు సైన్యపతుల్ జనుదెంచి యుద్ధతిన్. వ॥ ఇట్లువచ్చి.

క. కట్టల్కనమ్మహీశులు। ముట్టడిగా వింత మొక్క మొగినుజ్జయినీ
పట్టణమున కనిసేన। దిట్టముగా జనిచిరపు డుద్ధీకోద్ధతులై.

క. అత్తఱిదాజనపతియా। వృత్తాంతము వినిపురంబు వెలుపట పరిభూ
భృత్తులు చేరుటకెంతయు। జిత్తంబున భయము దోపజింతిలుచుండెన్॥

ఉ. ఈనరనాథయూథపు లనేకులు వీరలతో డసంగరం
బేనొనరింపజాల బరమేశ్వరుడే యొకనాకు దిక్కటం
చానగరంబు వాకిట మహారథుల న్నియమించి యంతటన్
మానక రారికిన్ శరణు జొచ్చె దృఢకృత చిత్తవృత్తియై॥

చ. కమలభవుండు సారథిగ గర్భుర శైలము కార్ముకంబుగా
క్షమయరదంబుగా ధరణి చంద్రులు చక్రయుగంబు గాగ వే
దములు తురంగమంబులుగ దానవవైరి శరంబుగా భుజం
గమపతి మౌర్వి గాదగు మృగాంకధరుం ద్రిపురారి గొల్చెదన్॥

వ॥ అని నిశ్చయించి.

క. శూలాయుధుడైన మహా। కాళేశ్వరు గుడికి జేరి ఘనమతి నభిషే
కాలంకారక్రియలను। మాలూరదళార్చనము లమర్చె నుభక్తిన్॥

చ. మఱియును గంధజాతములు మానితగోఘృతదీపమాలికల్
సురుచిరభక్ష్యభోజ్యములు చోష్యఫలాద్యమృతోపహారము
ల్నిరుపమమంత్రపుష్పము లనేకములయిన ప్రదక్షిణంబులున్
గురుతర వందనంబులును గోరి యొనర్చెను జంద్రభూమికిన్॥

వ॥ మఱియు నమ్మహీనాథుండు నిజమంత్రిపురోహితసామంతనిద్య

జనభూసురపరివృతుండై మహోత్సవంబుగాన హోరాత్రంబులనన్యమా నసుండయి శివారాధనానంద భరితుండయియుండు నట్టిసమయంబున.

క. ఆపురిగాపురముండిన। గోపవధూవిధవయొకతె గొడుకునుమేధా
టోపునిబంధుబ్ధంబుల। పావనిదయునెత్తికొనుచు బ్రముదితమతియై॥

వ॥ అమ్మహాదేవు దేవాలయంబుగోపురికింజని యుందొక్కచోట.

గీ. నిలిచియాదేవదేవునినీలకంఠు। భక్తవత్సలుబార్వతీప్రాణనాథు
శ్రీమహాకాళదేవునిఁజేరిభక్తి। బూజకావించుధాత్రీశుఁ బొంచిచూచి॥

వ॥ అప్పుడవ్వల్లవపల్లవాధరి మఱియు నారాజమూర్ఘన్యుండు ధన్యుండయి యుద్ధశాధరధనుర్ధరు నీశ్వరువివిధోపాయంబుల ధ్యానంబుననారాధనంబుసేయు తద్విధానంబు సర్వంబునుంకనుంగొని మనంబున బెనంగొను సంతసంబున నచ్చటిముక్కంటికిమ్రొక్కి యక్కొడుకుందానును నిజశిరంబునకుం జనుదెంచియుండునంత॥

గోపబాలునిచరిత్రము.

క, ఆగోపస్త్రీసుతుడను। రాగంబునభక్తితోడరాజేంద్రుడుత
ద్భోగివిభూషణుపూజలు। బాగుగజేయుటలుచూచి భావములోనన్॥

క, వలుమఱుతద్విధమంతయు। దలచుచునబ్బాలకుండు దాత్పర్యమునం
బలువుగఫుష్పలుబత్తియు। జెలువుగనవియెల్లదెచ్చిశివుఁబూజింపన్॥

వ॥ ఇట్లుతెనకుమనోహరంబులయిన పత్రపుష్పంబులుదెచ్చుకొనిభక్తిముక్తిప్రదాయకంబగు శివపూజసేయనుద్యోగించి.

గీ, తడయకవుడు వాడుదనయింటిచేరువ। నున్నపాడుగుడిసెయూష్చియలికి
యందులోనవ్యాద్యమగునొకశిల దెచ్చి।దివ్యలింగముగబ్రతిష్ఠజేసి॥

గీ. అపుడువేడ్కతోడనభిషేకమొనరించి। వస్త్రభూషణములువరుసగంధ
ముక్షతలునొనంగినట్టివాడఖునపత్ర పుష్పములనుబొసగబూజసేసి॥

వ॥ ధూపదీపనైవేద్య తాంబూలాదు లాత్మకల్పించి సమర్పించిన వాడయి యప్పుడు॥

తోట.నగపతిముందటనాట్యముద్రొక్కన్।గగనశిరోజునిగానముసేయన్।
భగవంతునిపదభజనమొనర్చున్। జగదీశ్వరుసంస్తవముపఠించున్॥

వ॥ ఇవ్విధంబున న్నాగోపబాలకుండు బాలక్రీడావినోదంబున నానృపాలుం డాచరించు విధంబున దానును శివార్చనంబు సేయుదు నని సంకల్పించి యాకృతకలింగంబునకు షోడశోపచారవిధులును నేమన్కారం

బలుం జేయుచు గొంతప్రొద్దుగడపి భోజనవాంఛానిరతుండయి నిశ్చలభా
వంబున బరమేశ్వర ధ్యానంబు సేయుచు నిమీలితలోచనుండును బద్ధాంజలీ
పుటుండును ననన్యమనస్కుండు నగుచు నహూధిఃష్టాతిశయంబున స్థాణురూ
పంబున నుండునంత.

సీ. ఆబాలకుని తల్లి యరుదెంచి మమతచే భుజియింపరమ్మని పుత్రుఁ బిలువ
మునిపోల్కి నున్న యా ముద్దుల పాపని పలుమార జేరిన బలుకకున్న
దగ్గర నేతెంచి తాడనంబులు సేయ స్థాణువు పగిది నిశ్చలత నుండ
నతినిష్ఠురోక్తుల నదలించి బెదరించి కోపంబు దీపింప గోపిక యున్,

తే. మారుమాటాడకున్న కుమారు దిట్టి, కొట్టి చాలించ యచ్చోట దిట్టమైన
పూజ యంతయు జెరిచి దుర్బుద్ధి యగుచు, దూరముగ నశ్మలింగంబు బారవేచె.

క. కొంతవడికి నా బాలకు, డెందయు కను దెరచి చూచి యిది యేమియొకో
వింతయటంచును మదిలోఁ, జింతింపుచు రోదనంబు సేయఁదొడఁగెన్ ॥

వ. ఇవ్విధంబున నాగోప బాలకుండు కొంతప్రొద్దునకు విగత శో
కుండై యిక్కార్యంబు మదీయ జననీకృతంబు గావలయునని మనంబున
నిశ్చయించి తద్దోషపరిహారార్థంబుగా నప్పరమేశ్వరుని ధ్యానంబొనరిం
పుచు నిట్లని స్తుతియించె.

క. పరమేశ్వర శివశంకర, కరుణాకర నీలకంఠ గజచర్మధరా
గిరిపుత్రీకామనోహర, పురహర ననుఁ బ్రోవుమఖిల భూతశరణ్యా॥

మత్తకోకిల. తాను జేసిన శంభుపూజ యుదగ్రమైతమ తల్లియు
జ్ఞాతియై పడఁద్రోచిపోయెను శంకరా నను గావుమా
దీనరక్షక భక్తవత్సల దేవదేవ దయానిధీ
మానినన్నుతయంచు నేడ్చుచు మైమరుంగక మూర్ఛిలెన్.

తే. అంత బాలకుండు నవనిపై బడియుండి, బుద్ధి దెలిసి కొంతప్రొద్దునకును
మూర్ఛదేరి లేచి ముందట నొక్కెడ, నాలయంబు గాంచె నద్భుతముగ.

ఉ. శ్రీరమణీయముజ్జ్వల విచిత్రమణీవిలసద్ధిరణ్మయ
ద్వారకవాటతోరణము వజవిదూరజమౌక్తికప్రభా
పూరిత వేదికాస్థలము భూరితరస్ఫటికాభిరామసౌ
ధోరునవీన హేమకలశోన్నత మయిన శివాలయంబునన్.

గీ. దివ్యచింతామణి ప్రభాదివ్యమాన, భద్రపీఠంబునందుఁ బ్రభాతకాల
భానుకోటిప్రకాశమై బరగునట్టి, భవ్యలింగంబు గాంచె నా బాలకుండు,

వ. కనుంగొని తదీయ మహాప్రభావంబునకు వెఱగుపడి విస్మిత స్వాంతుండును పులకాంకురితగాత్రుండును హర్షాశ్రుమిళితనేత్రుండును నై గద్గదస్వరంబున నిట్లని స్తుతియించె.

సీ, జయభక్తసముదాయసంరక్షణోత్సాహ జయకాలకూటభక్షణవినోద
జయవిష్ణుకాండకాంచనశైలకోదండ జయభద్రజాండభాస్వత్ప్రచండ
జయశైలజాచిత్తజలజాతరోలంబ జయరక్షితాపన్నజనకదంబ,
జయజహ్నుకన్యకాజలసిక్తవరజూట జయజయహల్లకసఖకిరీట
జయరజితభూధరాంచితస్థలనివాస
జయవృషతురంగరాజీవశరవిభంగ
జయకృతాంతకమృత్యుభంజనవిలాస
జయకృపాపాంగధవళాంగ శంభులింగ॥

శా, స్వామినీదుమహత్త్వముం దెలియగా శక్తుండ నేగాను వి
ద్యామూఢుండను గోపబాలకుడ వీతప్రజ్ఞుడన్ చేవరీ
సామర్థ్యంబు విరించిముఖ్యవిబుధుల్ చింతింపగా లేరు లీ
లామూర్తిన్ ప్రభవించుటద్భుతము నీలగ్రీవ విశ్వేశ్వరా॥

క, మాతల్లినిను దిలోక, ఖ్యాతునిగా దెలియజేకతినాత్మకరాయై
వీతప్రజ్ఞత జేసిన, పాతకములు పరిహరించు పరమాత్మశివా॥

వ॥ అని ఇవ్విధంబున బహుప్రకారంబుల వినుతులు సేయుచున్న సమయంబున॥

ఆ॥ సరసతరపద్మినీదివాసంగమంబు, చేసితద్దోష పరిహారసిద్ధికొఱకు
స్నానమొరింపఁగా బోవుచందమునను
పశ్చిమాంబుధిలో గ్రుంకె భానుడపుడు॥

వ, ఆసమయంబున గోష్ఠబాలకుండు భోజనేచ్ఛావిరహితుండై యమ్మహాప్రదోషకాలంబున మహాదేవుపూజనబుగావించి యత్యద్భుతకరంబయిన యీవృత్తాంతంబు తమతల్లికిం దెలియబలుకవలయునని మనంబున నిశ్చయించి యతిత్వరితంబుగా నిజగృహంబునకు జనుదెంచెనంత,

క, నవరత్నహేమమయమై, యవిరళధనధాన్యయుక్తమై శాంబవదా
శివుకృప చేనాక్షోపీ, బవనము వెలసెను గుబేర బవనము మాడ్కిన్॥

క, రయమున జనని నిజమందిర, శయనస్థలమునను జేరి జననీ లెమ్మా
జయము శుభంబులు వెలయగ, దయతో నీశ్వరుఁడొసంగెఁ దగు విభవంబుల్॥